రైల్వే టికెట్ రిజర్వేషన్ గడువు 60 రోజులే

రాజమహేంద్రవరం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి) : రైల్వే అడ్వాన్స్ టికెట్ రిజర్వేషన్ల బుకింగ్ గడువును రైల్వే శాఖ భారీగా కుదించింది.ప్రయాణ సమయంతో కలుపుకుని 60 రోజుల్లోపు అడ్వాన్స్ రిజర్వేషన్ల సౌకర్యం ఉంటుంది.ఇది నవంబరు 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది.ఇప్పటి వరకూ బుక్ చేసుకున్న వారితో పాటు ఈనెల 31వతేదీలోపు బుక్ చేసుకున్నవారికి మాత్రం 120 గడువు ఉంటుంది. ఫారన్ టూరిస్ట్‌లకు 365 రోజుల పరిమితి మాత్రం కొనసాగుతుంది.

వివాహిత ప్రాణం తీసిన ఇన్‌స్టాగ్రామ్ పరిచయం

రాజానగరం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాగ్రామ్ పరిచయం ఒక వివాహిత ప్రాణం తీసింది.రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాతేరు గ్రామానికి చెందిన వివాహిత ఉల్లి ఉమాదేవి(32)కు ఏడాది కిందట విశాఖపట్నానికి చెందిన వ్యక్తితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆమెకు పాప కూడా ఉంది. ఎమోషనల్‌గా బ్లాక్ మెయిల్ చేస్తూ ఆమె దగ్గర నుంచి బంగారు ఆభరణాలు తీసుకున్నాడు. అయితే ఆమె ఎంత అడిగినా బంగారు ఆభరణాలు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ వచ్చాడు. ఆభరణాలు ఇవ్వకుండా అతను మోసం చేయడం.. అది ఇంట్లో తెలియడంతో ఆమె ఇంట్లో గొడవ జరిగింది.దీంతో వారం కిందట చక్రద్వారబంధంలోని పుట్టింటికి వచ్చేసింది. ఇదిలా ఉండగా బుధవారం తెల్లవారుజా మున ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తర లించి పోస్టుమార్టంచేసి బంధువులకు అప్ప గించారు.మృతురాలి తమ్ముడి ఫిర్యాదు మేరకుఎస్ఐ మనోహర్ కేసు నమోదు చేశారు.

22 కేజీల గంజాయి పట్టివేత

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 17: రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ గూడ్స్ గేట్ సమీపంలో రైలు దిగి నగరంలోకి వస్తున్న ముగ్గురు రౌడీషీటర్లను టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుంచి 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాజమహేంద్రవరం ఇన్నీసుపేట కు చెందిన రౌడీషీటరు యాదవ ప్రసాద్, ఆల్కట్ గార్డెన్స్‌కు చెందిన గణేష్, ఉల్లితోట వీధికి చెందిన గారపాటి దుర్గాప్రసాద్‌లు బ్యాగులతో రాజమహేంద్రవరం గూడ్స్ గేటు సమీపంలో రైలు దిగి వస్తుండగా టూటౌన్ సీఐ దుర్గాప్రసాద్ వారిని పట్టుకున్నారు. వారి వద్ద బ్యాగులో ఉన్న 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేశారు.

పులగుర్త వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించాలి

పులగుర్త చేనేత వస్త్రాలకు గణనీయమైన ప్రాచుర్యం కలగజేసేందుకు తగిన ప్రతిపాదనలు,సూచనలతో రావాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.కలెక్టరేట్‌లో గురువారం చేనేత, ఇతర అనుబంధ శాఖల అధికారులతో పులగుర్త మురమండ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే పులగుర్త చేనేత వస్త్ర సొసైటీకి తనదైన ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

తాడిపర్రులో ఉద్రిక్తత





సర్దార్ పాపయ్య గౌడ్ విగ్రహ ముసుగు తొలగింది.. రెండేళ్ల కిందట ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.. నాడు ఒక సామాజిక వర్గం విగ్రహావిష్కరణకు ప్రయత్నించగా మరో సామాజిక వర్గం అడ్డుకుంది. దీంతో ఇరుసామాజిక వర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.. దీంతో నాడు ఆవిష్కరణ జరగలేదు.. అయితే గురువారం పలువురు మహిళలు ఆ విగ్రహంపై ఉన్న ముసుగు తొలగించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తగా ఆర్‌డీవో రాణిసుస్మిత, పోలీసులు రంగంలోకి దిగి సర్దుబాటు చేశారు. - వివరాలు 6లో

గుండెపోటుతో డీపీవో శ్రీనివాసరావు మృతి



ఇప్పటికే రెండు సార్లు గుండె పోటు వచ్చింది.. మూడు స్టంట్లు పడ్డాయి.. మూడోసారి గుండెపోటు వచ్చినా గుర్తించలేకపోయారు.. గ్యాస్ నొప్పి అనుకున్నారు.. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు.. అక్కడ కార్డియాలజీ డాక్టర్ లేరు.. డ్యూటీ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు.. వారూ గుర్తించలేకపోయారు.. గురువారం తెల్లవారు జామున 3 గంటలైనా నొప్పి తగ్గకపోవడంతో డెల్టా ఆసుపత్రికి రిఫర్ చేశారు.. ఐసీయూలో ఉంచి చికిత్స అందించినా ఫలితంలేకపోయింది.. - వివరాలు 7లో

ఇసుక కష్టమే!



ఇసుక కష్టాలు అన్నీ ఇన్నీ కావు.. ఇసుక లేక జిల్లా వ్యాప్తంగా వేలాది భవనాలు అసంపూర్తిగా నిలిచి పోయాయి..జిల్లా వ్యాప్తంగా బోట్స్‌మన్ సొసైటీల కు అనుమతిచ్చినా.. గురువారం నుంచి ఓపెన్ రీచ్‌లు తెరుచుకున్నా ఇసుక కొరత మా త్రం తీర లేదు. ఆఫ్‌లైన్ విధానంలో ఇసుక బుక్ చేసుకుందామని ర్యాంప్ వద్దకు వెళ్లినా లేదనే సమాధానమే వినిపిస్తోంది. కళ్లెదుట చూస్తే గుట్టలుగా ఇసుక ఉన్నా లేదనే మాటే వినిపించింది. మరో వైపు ఇసుక బుకింగ్‌కు ర్యాంపుల వద్ద ఉన్నా మీరు 5 కి.మీ దూరంలో ఉన్నారు.. బుకింగ్ పాయింట్ వద్దకు వచ్చి బుక్ చేసుకోండి అని మెసేజ్ రావడంతో ఖంగుతిన్నారు.

రీచ్‌లలో గుట్టలు.. ఆన్‌లైన్‌లో నో స్టాక్ బోర్డులు

- ఆరంభంకాని ఓపెన్ రీచ్‌లు
- ఆఫ్‌లైన్.. ఆన్‌లైన్‌లో కష్టాలు
- తీరని ఇసుక కొరత
- భవన యజమానుల గోల
- మరో 10 రోజులు ఇంతే

రాజమహేంద్రవరంసిటీ,అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇసుక కష్టాలు నానాటికి పెరిగిపోతున్నాయి. జిల్లా స్థాయి అధికారుల ప్రకటనలకు రేవుల్లో వాస్తవ పరిస్థితులకు చాలా తేడాలు ఉన్నాయి.గత మూడు నెలలుగా ఇసుక కష్టాలు జిల్లాను వెంటాడుతున్నాయి. లక్షల క్యూబిక్ మీటర్లు ఇసుక గోదావరిలో ఉన్నా ప్రజావసరాలకు సకాలంలో అందడంలేదు.జిల్లావ్యాప్తంగా ఇసుక రేవుల్లో ఈ నెల 16 నుంచి ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ బుకింగ్‌లు ప్రారంభిస్తున్నామని కలెక్టర్ ప్రశాంతి ప్రకటించారు.విధివిధానాలు ప్రకటించారు. కట్ చేస్తే గోదావరి ఇసుక రేవుల్లో పరిస్థితి అధికారుల ప్రకటనలకు భిన్నంగా ఉంది. ఆఫ్‌లైన్ బుకింగ్‌లు కావడంలేదు. చాలా మంది భవన యజమానులు గురువారం రాజమహేంద్రవరంలోని గాయత్రి ర్యాంపునకు వచ్చి ఇసుక అం దక నిరాశగా వెనుతిరిగారు.

రేవుల్లో గుట్టలు.. ఆన్‌లైన్‌లో నోస్టాక్

జిల్లాలో రాజమహేంద్రవరం, రూరల్, సీతానగరం కొవ్వూరు, నిడదవోలు, పెరవలి నుంచి ఇసుక సరఫరా చేస్తారు. అయితే జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఇసుక కొరత ఉంది. దీంతో భవన నిర్మాణదారులు చాలాకాలంగా అయోమయ పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఇసుక కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తే ఇసుక రీచ్‌లు పేర్లు చూపిస్తూ పక్కనే ఇసుక లేదు ఇసుక అందుబాటులో ఉంది అనే రెండు సంకేతాలు చూపించడం గమనార్హం. రాజమహేంద్రవరానికి గోదావరి అవతల రేవులలో ఔరంగాబాద్‌లో ఇసుకలేదు, దొడ్డిగుంట ఇసుకలేదు, ఔరంగాబాద్ 2 ఇసుక లేదు, ఎరినమ్మరేవు ఇసుకలేదు. కొవ్వూరు రేవు ఇసుకలేదు, పెం డ్యాలరేవు ఇసుకలేదు, రాజమహేంద్రవరం కోటిలింగాలరేవు ఇసుకలేదు అని చూపించింది.తీరా ఆయా రేవుల్లో ఇసుక గుట్టలు ఉండడం గమనార్హం. రాజమహేంద్రవరం గాయత్రి రీచ్‌లలో ఇసుక ఉంది కాని లేదని చూపించింది. గోదావరి అవతల ఇసుక మధ్యమధ్యలో ఉన్నట్టు చూపిస్తుంది. గోదావరి అవతల నుంచి ఇసుక తెచ్చుకోవాలంటే ట్రాన్స్‌పోర్టు పెరుగుతుంది. టోల్‌గేట్ చార్జిపడుతుంది.ఈ రెండు అదనపు చార్జీలు లేకుండా రాజమహేంద్రవరంలోనే బుక్ చేసుకుందామంటే గాయత్రి, కోటిలింగాల ఘాట్లు అసలు ఆన్‌లైన్‌లో కనిపించడంలేదు. దీని వెనుక మతలబు ఏమిటో అధికారులకే తెలియాలి.దీంతో భవన యజమానులు నలిగిపోతున్నారు.ఈ నెల 16 నుంచి ఇసుక అందుబాటులోకి వస్తుందని ఆశపడిన ప్రజలకు నిరాశేఎదురైంది. భవన నిర్మాణాలు ఆగిపోయి యజమానులు బాధపడుతుంటే పనుల్లేక కుటుంబాలు గడవడం కష్టం గా మారిందిని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

ఇసుక గుట్టలున్నా.. నో స్టాక్ బోర్డులా!



ఇసుక ఆన్‌లైన్ బుకింగ్‌కు ప్రయత్నిస్తే నోస్టాక్ అని వస్తుంది.రేవులో ఇసుక గుట్టలున్నా నో స్టాక్ అని వస్తుంది. ఇసుక లేక సుమారు 40 రోజులుగా మా పనులు ఆగిపోయాయి. ఆన్‌లైన్ లో ఇసుక దొరకడంలేదు.అదే బ్లాక్‌లో కావాలంటే ఇసుక లభ్యమౌతుంది.ఇసుక సామాన్యులకు అందుబాటులో లేదు. అధికారులు చెప్పేదొకటి..ర్యాంపుల్లో జరిగేదొకటి..

శ్రీనివాసరావు ,రాజమహేంద్రవరం

ఇంత దారుణం ఎన్నడూ చూడలేదు



నెల రోజుల నుంచి ఇసుక కోసం ఎదురుచూస్తున్నా. ఆన్‌లైన్ బుకింగ్‌నకు ప్రయత్నిస్తే కొంతకాలం ఓపెన్ కాలేదు. ఇటీవల ఓపెన్ అయినా నో స్టాక్ వచ్చింది. ఆఫ్‌లైన్ అన్నారు కదా అని రేవులోనే బుక్ చేసుకుందామని వస్తే ఇక్కడ బుకింగ్ లేదు. ఇలా ఎన్నిరోజులు బాధలు పడాలి. ఇది చాలాదారుణం.. ప్రభుత్వం తక్షణమే సమస్యను సరిచేసి ఇసుక అందించాలి. **- జి.శ్రీను, రంగంపేట**

రీచ్‌లు 'ఓపెన్' కాలేదు!

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఓపెన్ ఇసుక రీచ్‌లు ఆరంభం కాలేదు. ర్యాంపులో నీళ్లు ఉండడం, బాటలు తడిసి ఉండడంతో ఓపెన్ ర్యాంపులు మూతపడే ఉన్నాయి. జిల్లాలో 17 ఓపెన్ రీచ్‌లకు టెండర్లు పిలిచి 14 ఓపెన్ రీచ్‌లకు అనుమతి చ్చిన సంగతి తెలిసిందే. జిల్లాలో కడియం మండలంలోని వేమగిరి- కడియపులంక ర్యాంపులో 457 హెక్టార్లలో 68,550 టన్నుల ఇసుక తీతకు అనుమతిచ్చారు. సీతానగరం మండలం వంగలపూడి-1లో 4.81 హెక్టార్లలో 72,450 టన్నులు, వంగలపూడి-2లో 4.59 హెక్టార్లలో 64, 850 టన్నులు,ములక్లంక, కాటవరం ర్యాంపుల్లో 4.52 హెక్టార్లలో 67.810 టన్నులకు తీతకు అనుమతిచ్చారు. పెరవలి మండలం తీపర్రు -2లో 4.98 హెక్టారలో 74.700 టన్నులు, తీపర్రు-3లో 4.53 హెక్టార్లలో 67,424 టన్నులు, నిడదవోలు మండలం పెండ్యాల- 2లో 4.30 హెక్టార్లలో 73,500 టన్నులు, పందలపర్రు ర్యాంపులో 4.33 హెక్టార్లలో 73,350 టన్నుల , జీడిగుంట ర్యాంపులో 4.38 హెక్టార్లలో 74, 700 టన్నులకు అనుమతిచ్చారు. కొవ్వూరు పరిధి చిడిపి ర్యాంపులో 4.93 హెక్టార్లలో 73,500,కుమారదేవం ర్యాంపులో 4.80 హెక్టార్లలో 72 వేల టన్నులు , కుమారదేవం -2లో 4.52 హెక్టార్లలో 69,700 టన్నులు,. కుమారదేవం -3లో 4.20 హెక్టార్లలో 63 వేల టన్నులు ,తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ర్యాంపులో 3 హెక్టార్లలో 45 వేల టన్నుల ఇసుక తీతకు అనుమతిచ్చారు. ఆరు నెలల్లో ఇసుక తీతను పూర్తి చేయవలసి ఉంది. బుధవారం నుంచే ఆరంభించినా అధికారులు ప్రకటించినా ఒక్క ర్యాంపు మొదలు కాలేదు. పైగా కాకరపర్రు, ముక్కామల, మల్లేశ్వరం ర్యాంపుల టెండర్లను పెండింగ్‌లో పెట్టిన సంగతి తెలిసిందే. మరో పదిరోజుల తర్వాతే ఓపెన్ రీచ్‌ల ఇసుక అందుబాటులోకి వస్తుంది.

గొంతు.. తడి పేదెలా!



18 రోజులుగా అందని సత్యసాయి తాగునీరు

- 22 గ్రామాలకు కట్‌కట
- ప్రజల దాహం కేకలు
- భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్
- తాగాలంటే భయంభయం
- సత్యసాయి నీటిపైనే ఆధారం
- పట్టని అధికార గణం
- నీటికి వేచిచూస్తున్న జనం

కోరుకొండ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : లక్ష్యం ఘనం.. ఆచరణ శూన్యం.. ప్రజల కష్టాలు చూసినా కరగని నాయకగణం.. సుమారు లక్ష మంది ప్రజల దాహార్తితో అలమటిస్తున్నా అటువైపు ఏ ఒక్కరూ కన్నెత్తి కూడా చూడడంలేదు. సమస్య ఈనాటిది కాదు గత 18 రోజులుగా ఉన్నా పట్టిం చుకున్నవారే లేరు. పోనీ మండలంలో వచ్చే బోరు నీరు తాగుదామంటే ఫ్లోరైడ్ ప్రమాదం.. దీంతో కోరుకొండ మండలంలో 22 గ్రామాల ప్రజానీకం దాహం కేకలు వేస్తున్నారు..

16 ఏళ్ల కిందట పథకం ఏర్పాటు

కోరుకొండ మండలం 22 గ్రామాల్లో ఉన్న భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండడం వల్ల ఈ మంచినీటి వాడొద్దని భూగర్భ శాస్త్రవేత్తలు 20 ఏళ్ల కిందట సూచించారు. ఈ సమస్య పుట్టపర్తి భగవాన్ సత్యసాయిబాబాకు తెలియడంతో ఆయన స్పందించారు. గ్రామాలకు గోదావరి జలాలను అందించే బృహత్తర కార్యక్రమం చేపట్టారు. దానిలో భాగంగా అఖండ గోదావరి నది పురుషోత్తపట్నం వద్ద పంప్‌హౌస్ ఏర్పాటు చేసి గోదావరి జలాలను శుద్ధి చేసి పైపులైన్ ద్వారా కోరుకొండ, గోకవరం, ఏజెన్సీ ప్రాంతంలోని పలు గ్రామాలకు మంచినీరందించే ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రత్యేకంగా గోదావరి మంచినీరందించడానికి జీఎల్‌ఆర్ ట్యాంకులు నిర్మించారు. ఎల్‌అండ్‌టి సంస్థ పనులు చేపట్టింది. అప్పట్లో భగవాన్ శ్రీ సత్యసాయి ట్రస్టు సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసింది. అప్పటి నుంచి కోరుకొండ మండల ప్రజానీకానికి గోదావరి జలాలు మంచినీరుగా అందిస్తున్నారు.

నిర్వహణ గాలికి..

పథకం పూర్తయిన తరువాత మంచినీటి సరఫరాను ఆర్‌డబ్ల్యూఎస్‌కు అనుసంధానం చేసింది. అప్పటి నుంచి ఈ సంస్థలో పనిచేసే సిబ్బందికి ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా జీతాలు చెల్లించాల్సి వచ్చింది. అప్పటి నుంచే ప్రజలకు మంచినీటి కష్టాలు ఆరంభమయ్యాయి. సకాలంలో సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడం వల్ల అనేక సార్లు సిబ్బంది సమ్మెలు చేయడం పరిపాటిగా మారింది. తాజాగా దసరాకు ముందు తమకు ప్రభుత్వం బకాయి పడ్డ 16 నెలల వేతనాలు చెల్లించాలంటూ సిబ్బంది సమ్మెకు దిగారు. అయితే 18 రోజులు గడుస్తున్నప్పటికీ మంచినీరందక ప్రజలు అలమటిస్తున్నారు.అటు ఫ్లోరైడ్ నీరు తాగలేక..ఇటు గోదావరి నీళ్లు రాక కోరుకొండ మండలంలో సుమారు లక్ష మంది ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొంత మంది సుమారు 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న రాజమహేంద్ర వరం వచ్చి మంచినీటిని తీసుకెళుతున్నారు. మరికొంత మంది దగ్గరలో ఉన్న ఇతర మండలాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి 18 రోజులుగా ఆగిన గోదావరి జలాలందించాలని ప్రజలు కోరుతున్నారు.



పాదయాత్రలో భాగంగా లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వాటర్ స్కీమ్ ఉద్యోగులు (ఫైల్)

8 నెలలుగా సిబ్బందికి జీతాల్లేవ్

గోపాలపురం, అక్టోబరు 18 : ప్రభుత్వాలు మారినా సత్యసాయి మంచినీటి సరఫరా కార్మికుల జీవితాల్లో మార్పు రాలేదనే చెప్పాలి. గత 8 నెలలుగా వేతన బకాయిలు చెల్లించకపోవడంతో సత్యసాయి మంచినీటి సరఫరా కార్మికులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో సత్యసాయి మంచినీటి సరఫరా పథకంలో సుమారు 110 మంది కార్మికులు పనిచేస్తున్నారు. గత 8 నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నీటి సరఫరా కొన సాగుతున్నప్పటికీ జీతాలందక అప్పులతో నెట్టుకొస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డామని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరలా అదే సమస్య పునరావృతం కావడంతో తమ వెతలు ప్రభుత్వాలకి పట్టవా అంటూ కార్మికులు తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుత పాలకులు, అధికారులు స్పందించి సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి నెలా జీతాలు చెల్లించేలా చూడాలంటున్నారు.

యూటీఎఫ్ నిరసన

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజమహేంద్రవరంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ధర్నా చేశారు. పదోన్నతులు ఇవ్వాలని, బదిలీలను వెంటనే చేపట్టాలని, జీపీఎఫ్ ఖాతాలు తెరవాలని , నాన్ టీచింగ్ స్టాఫ్‌ను భర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిల్లా శేఖర్ డిమాండ్ చేశారు. ఈ నెల 24న విద్యాశాఖ డైరెక్టరేట్ వద్ద ధర్నా చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే షరీఫ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూషణ్, జనరల్ సెక్రటరీ జేవీవీ. సుబ్బారావు, యూటీఎఫ్ టౌన్ అధ్యక్షుడు జి. అప్పారావు, నరేష్, జేడీ సుహాసిని, తేజ, విజయ్‌కుమార్, ప్రసన్నేశ్వరి పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులు..

ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల క్రమబద్ధీకరణ ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయిందని దానిని తిరిగి అమలు చేయాలని కోరుతూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు యు.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 24 ఏళ్ళ నుంచి ఒప్పంద అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి కోసం తెచ్చిన యాక్టు 30, జీవో నెం 114ను తక్షణమే అమలు చేయాలన్నారు.ఈ మేరకు 14 నుంచి 19వ తేదీ వరకు పసుపు రిబ్బన్లతో విధులకు హాజరవుతున్నట్టు తెలిపారు.



చిన వెంకన్న కల్యాణోత్సవం.. పట్టువస్త్రాలతో ఆలయ చైర్మన్ సుధాకర్, ఎమ్మెల్యే మద్దిపాటి

ఘనంగా చినవెంకన్న కల్యాణం

ద్వారకాతిరుమల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి):సర్వజగద్రక్షకుడైన శ్రీవారు సర్వాభరణ భూషితుడై పెండ్లి అలంకారాల్లో ఉండి, నుదుటున కల్యాణ తిలకం..బుగ్గన చుక్కలతో సిగ్గులొలుకుతున్న అలివేలుమంగ, ఆండాళ్ దేవేరులను పరిణయమాడారు. ఈ కల్యాణ ఘడియలో స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షించి భక్తులు తరించారు. ఈ అద్భుత దృశ్యం ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి ఆవిష్కృతమైంది.తొలుత రాత్రి తొళక్క వాహనంపై శ్రీవారు, అమ్మవార్ల కల్యాణమూర్తులను ఉంచి అలంకరించి ఆలయ అనివేటి మండపంలో ఏర్పాటు చేసిన వేదిక దగ్గరకు తీసుకొచ్చి అక్కడ బంగారు సింహాసనంపై కల్యాణమూర్తులను ఉంచి కల్యాణతంతు ప్రారంభించారు.పాంచాహ్నిక దీక్షతో వైఖానస ఆగమాన్ని అనుసరించి జరిగిన కల్యాణ తంతులో అర్చకులు ముందుగా శాంతి హోమాన్ని జరిపి సర్వదేవతారాధన, సంకల్పం, కంకణ పూజలు నిర్వహించారు. దేవస్థానం తరపున ఆలయ చైర్మన్ రాజా ఎస్‌వీ సుధాకర రావు, ప్రభుత్వం తరపున గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు అందించారు. సుముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ధరింపచేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు వైభవోపేతంగా జరిపించారు.ఆలయ ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తి కల్యాణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బ్రాండ్లు..బాదుడే!



కొత్త చుక్క అధరహో

- కొత్త సీసా.. పాత ధర
- ఇప్పటికీ గత ప్రభుత్వంలో ధరలే
- మందుబాబుల బెంబేలు
- జిల్లా వ్యాప్తంగా 125 షాపులు
- తొలిరోజు 74 ఆరంభం
- ధరలు తగ్గించాలని డిమాండ్
- నాణ్యమైన బ్రాండ్లతో సంతృప్తి

కొవ్వూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : కొత్త మద్యం పాలసీలోను మందుబాబులకు ఊరట లభించలేదు. కూటమి ప్రభుత్వం మద్యం అమ్మకాల్లో పాత విధానాన్ని రద్దు చేసి ప్రైవేటు మద్యం పాలసీని తెరపైకి తెచ్చింది. జిల్లా వ్యాప్తంగా 125 షాపులకు 4384 దరఖాస్తులు అందాయి. ఈ నెల 14వ తేదీన రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించారు. ఇంత వరకూ అంతా బాగానే జరిగింది. లైసెన్స్ పొందిన వ్యాపారులు షాపులు ఏర్పాటులో నిమగ్నమయ్యారు. నూతన మద్యం పాలసీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తేవడంతో పాటు, ధరలను తగ్గిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. మందుబాబులు ధరలు తగ్గుతాయని ఆశపడ్డారు. అయితే ప్రైవేటు మద్యం దుకాణాల్లో యధావిధిగా అధిక ధరలకే మద్యాన్ని విక్రయిస్తున్నారు. కొత్త దుకాణాల వద్దకు వెళ్లిన మందుబాబులు ధర తగ్గకపోవడంతో షాపుల నిర్వాహకులతో వాగ్వాదానికి దిగుతున్నారు. పేరుకే కొత్త దుకాణాలని ధరలు ఏమాత్రం తగ్గలేదని మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు. ధరలు తగ్గకపోయినా నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులోకి తేవడంతో కొంతలో కొంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లైసెన్సు దక్కించుకున్న వారి దుకాణాలు ఏర్పాటుకు షాపులు దొరక్కపోవడంతో పూర్తిస్థాయిలో షాపులు తెరచుకోలేదు. జిల్లాలో తొలిరోజు 74 షాపులు మాత్రమే తెరుచుకున్నాయి. కొవ్వూరు సర్కిల్ పరిధిలో 16 షాపులకు గురువారం నాటికి 11 షాపులు ప్రారంభం అయ్యాయి. ఇంకనూ కొవ్వూరు మండలం కుమారదేవంలో 1, చాగల్లు మండలంలో 2, తాళ్లపూడి మండలంలో 2 షాపులు ప్రారంభించాల్సి ఉంది. కొత్త ధరలకు సంభందించి జీవో జారీ అయినప్పటికి అమలుకు సంబంధించి ఎక్సయిజ్ కమిషనర్ కార్యాలయం నుంచి డిపోలకు ఆదేశాలు అందవలసి ఉందని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా కొన్ని బ్రాండ్లకు సంబంధించి ధరలు తగ్గాయని, చీప్ రకం మద్యం బ్రాండ్లు రావలసి ఉన్నాయని అధికారులు అంటున్నారు.



ఆ ఊరంతా.. నిక్‌నేమ్‌లే!

ఒరే కలెక్టర్ ఎక్కడ..
జేడీ ఇంట్లోనే ఉన్నాడా..
సంతలో ఎంపీ కనిపించాడ్రా,
మన ఎనకే సైకిలేసుకుని వచ్చేత్తాన్నాడు..
వీళ్లందరూ సరే, నేపాల్ ఎక్కడ..
బాబూమోహన్ ఇంటి దగ్గర వాజ్‌పేయి,
జమదగ్ని బాతాఖానీ పెట్టారు..
మరి రొట్టు, చట్నీ సంగతేంటి..
ఏంటీ వీళ్లందరూ అక్కడుండటమేంటీ,
ఇంతకూ ఏంటి కథా అనేకదా మీ
గందరగోళం. అదేం లేదు, ఇవన్నీ
ఒకే ఊరిలో కొందరికి ఉన్న నిక్‌నేమ్‌లు.
ఇలా మారుపేర్లతో ఈ ఊర్లో వారంతా
పిలుచుకోవడం ఎన్నో ఏళ్లుగా ఉందట.
ఆ ఊరేంటి.. ఆ కథేంటంటే..

ఆ గ్రామంలో అసలు పేర్లు మరుగున పడిపోయి.. మారుపేర్లు మాత్రం చలామణీ అయిపోతున్నాయి. ఆ ఊళ్లో అడ్రస్ కావాలంటే అసలు పేరు పట్టుకుని వెళితే ఇబ్బందులు పడవల్సిందే. మారుపేరు (నిక్‌నేమ్) తెలుసుకుంటేనే సంబంధిత వ్యక్తుల అడ్రస్ దొరుకుతుంది. ఆ... విచిత్ర నిక్‌నేమ్‌ల గ్రామం ఎక్కడో కాదండోయ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలంలో ఉన్న బోడపాటివారి పాలెం. ఒక వ్యక్తి వ్యవహార శైలి, తీరుతెన్నులను బట్టి ఊళ్లో ఎవరో ఒకరు ఓ పెట్టుడు పేరు తగిలించేస్తారు. తర్వాత అదే అసలు పేరు అన్నట్టు చలామణీలోకి వచ్చేస్తుంది. కొన్ని పేర్లను పరిశీలిస్తే సాధనాల శ్రీవెంకట సత్యనారాయణ(జేడీ), యడ్లపల్లి శ్రీనివాసరావు (బాబుమోహన్), మేడిచర్ల ప్రసాద్ (ఎంపీ), బండి వెంకటేశ్వరావు (కలెక్టర్), నల్లా రామకృష్ణారావు (రెడ్డినాయుడు), పడాల వెంకటేశ్వరావు (సూపర్), యడ్లపల్లి నారాయణమూర్తి (ఉషశ్రీ), యడ్లపల్లి శ్రీను(గ్రీకు), మానేపల్లి వెంగ్రాజు(పిలక), అడబాల శ్రీనివాసరావు (పెద్దోడు), బోడపాటి వీరస్వామి(బాషా), నల్లా దుర్గారావు (గంగోలి), తోట శ్రీనివాసరావు(చలం), బోడపాటి వెంకటేశ్వరావు(గఫూర్), కుంపట్ల నరసింహరావు (సంప్రదాయం), బోడపాటి రామకృష్ణ(జమదగ్ని), నల్లా దుర్గా నరసింహరావు(చట్నీ), అడబాల దుర్గారావు(రొట్టు), చినిమిల్లి సతీష్ (వాజ్‌పేయి), పోలిశెట్టి గణపతి (నేపాల్) ఇలా.. ఆ గ్రామంలో చాలామందికి ఇలా నిక్‌నేమ్‌లతో పాపులర్. ఆవిధంగా పిలిస్తేనే వారి చిరునామా తెలిసేది. ఏమిటీ మారుపేర్ల కథ.. అని గ్రామస్తులను అడిగితే ఆసక్తికరమైన కథలూ తెలిశాయి. బండి వెంకటేశ్వరావుకు కలెక్టర్ పేరు ఎలా వచ్చిందంటే ప్రతి విషయానికి నియమ నిబంధనలు చెప్తూ అజమాయిషీ చేయడంతో ఆయనకు ఆ పేరు వాడుకలోకి వచ్చింది. అలాగే యడ్లపల్లి నారాయణ మూర్తికి ఉషశ్రీ పేరు ఎలా వచ్చిందంటే..

- అసలు పేర్లు మరుగు.. మారుపేర్లతోనే పిలుపు
- బోడపాటివారి పాలెంలో సంథింగ్ స్పెషల్

ఆకాశవాణిలో పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు (ఉషశ్రీ) నాటికలు, పురాణాలు గురించి అర్థమయ్యే రీతిలో ప్రేక్షకులకు వినిపించేవారట. అదే తరహాలో ఈయన మాట్లాడడంతో అప్పట్లో ఆ పేరు వచ్చింది. దుర్గానరసింహరావు, దుర్గారావు చిన్నతనం నుంచి మంచి స్నేహితులు కావడంతో రొట్టె, చట్నీగా కలిసి ఉంటారని ఒకరికి రొట్టె, మరొకరికి చట్నీగా నామకరణం చేశారు. ఇలా ప్రతి ఒక్కరి మారుపేరులో ఒక కథ ఉంది. అయితే మారుతున్నకాలంతోపాటు అధికంగా విద్యావంతులు కావడంతో ఆ తరహా నిక్‌నేమ్‌లు యువత పెట్టుకోవడం లేదని గ్రామస్తులు ఒకరు చెప్పారు. గత పదేళ్ల నుంచి నిక్‌నేమ్‌ల సంప్రదాయం ముగిసిందని ఆయన నవ్వుతూ చెప్పారు. కాకపోతే అంతకుముందు వరకు నిక్‌నేమ్‌లు పెట్టుకున్న వారంతా ఇప్పటికీ అదే పేర్లతో గ్రామంలో పిలుచుకుంటున్నారు.

ఈతరం ఒప్పుకోవడం లేదు..



నా పేరు సాధనాల శ్రీవెంకట సత్యనారాయణ. నేను గెడ్డం బాగా పెంచే వాడిని. అందుచేత నాకు జేడీ (హీరో జేడీ చక్రవర్తి) అనే పేరును మా గ్రామస్తులు పెట్టారు. ఆ పేరే ప్రస్తుతం వాడుకలో ఉంది. మా ముందు తరంతోపాటు మాతరం వరకే ఈ నిక్ నేమ్‌లు పరిమితయ్యాయి. ప్రస్తుత తరం నిక్‌నేమ్‌లకు ఒప్పుకోవడం లేదు. మా గ్రామంలో మాతరం వారికి సుమారు 90 శాతం వరకు మారుపేర్లు ఉన్నాయి. వాటితోనే మేం పిలుచుకుంటాం. ఎవరిని ఎలా పిలిచినా సరదాగానే తీసుకుంటాం.

సంతకానికే నా పేరును వాడతా..



నా పేరు నల్లా రామకృష్ణరావు. మారు పేరు రెడ్డి నాయుడు. నా పదేళ్ల వయస్సులో నాకు రెడ్డినాయుడు అనే పేరును మా బంధువులతోపాటు గ్రామస్తులు పిలిచేవారు. అప్పటినుంచి ఆ పేరే వాడుకలోకి వచ్చింది. నా అసలు పేరును సంతకానికి మాత్రమే వాడతాను. నా అసలు పేరు ఎవ్వరికీ తెలియదు. మా గ్రామంలో సొంత పేరుతో అడ్రస్ కావాలంటే కాస్త ఇబ్బంది పడవల్సిందే. నిక్‌నేమ్, తండ్రి పేరు తెలిస్తేనే అడ్రస్ దొరుకుతుంది.

- పి గన్నవరం (ఆంధ్రజ్యోతి)

సత్యదేవుడి గిరిప్రదక్షిణ ఏర్పాట్లపై అధికారుల పరిశీలన



గిరిప్రదక్షిణ మార్గంలో ఏర్పాట్లపై పరిశీలన చేస్తున్న అధికారులు

- నవంబరు 15న కార్తీక పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ
- గతంలో పల్లకీ, సత్యరథం ఒకేసారి పయనం


అన్నవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడికి జరిగే ఉత్సవాల్లో అత్యంత ప్రాధాన్యం కలిగిన గిరిప్రదక్షిణ ఏర్పాట్లకు సంబంధించి అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఏడాది నవంబరు 15న కార్తీక పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ జరగనుంది. దీనిలో భాగంగా గురువారం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు, ఆలయ అధికారులు గిరిప్రదక్షిణ జరిగే 8.4 కిలోమీటర్లను పరిశీలించారు. భక్తులు అధికంగా పాదరక్షలు లేకుండా ఈ కార్యక్రమంలో పాల్గొనుండడంతో దారిమార్గంలో రాళ్లు, రప్పలు, పిచ్చిమొక్కలు లేకుండా తొలగించడంతోపాటు, అవసరమైన ప్రదేశంలో క్వారీ క్రష్ వేయాలని నిర్ణయించారు. అదేవిధంగా భక్తులకు ఎక్కడెక్కడ పానీయాలు, పళ్లు, మజ్జిగ పంపిణీ స్టాల్స్ ఏర్పాటు చేయాలనే అంశంపై నివేదికను సిద్ధంచేశారు. దీనిని ఈవో దృష్టిలో ఉంచి తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ పర్యవేక్షణలో ఈఈ రామకృష్ణ, సహాయ కమిషనర్ రామ్మోహనరావు, ఏఈవో కొండలరావు, సూపరింటెండెంట్ బలువు, సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా భక్తుల రద్దీ దృష్ట్యా గతంలో మాదిరిగా కాకుండా స్వల్ప మార్పులు చేపట్టనున్నారు. దీనిలో భాగంగా 15వ తేదీ ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యదేవుడిని పల్లకీలో గిరిప్రదక్షిణ చేయిస్తారు. మధ్యాహ్నం సత్యరథంపై మరోసారి రత్న, సత్యగిరిలు చుట్టూ ప్రదక్షిణ చేయాలని నిర్ణయించారు. గతంలో సత్యరథం, పల్లకీ ఒకేసారి బయల్దేరగా సుమారు లక్షమంది వరకు వీటి వెంట ప్రదక్షిణ చేసేవారు. గిరిప్రదక్షిణ పూర్తయ్యాక భక్తులు రత్నగిరికి చేరుకుని స్వామిని దర్శించుకునేవారు. దీని వల్ల స్వామివారి దర్శనాలు, వ్రతాలు చేసుకునే భక్తులు, గిరిప్రదక్షిణ పూర్తయిన భక్తులు ఒకేసారి స్వామిదర్శనానికి విచ్చేస్తుండడంతో దర్శనంకోసం గంటలకొద్దీ వేచి ఉండాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నూతన విధానం వల్ల కొందరు భక్తులు పల్లకీ వెంట, కొందరు సత్యరథం వెంట గిరి ప్రదక్షిణలో పాల్గొంటారని భావిస్తున్నారు.

పులుల గుట్ట.. దూగుట్ట!



- దూవ్ అంటే గిరిజన భాషలో పులి
- నాడు దూవ్ గుట్ట.. నేడు దూగుట్ట
- పెద్దపులి సంచారంతో మరోసారి చర్చ

కూనవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కూనవరం మండల పరిసర ప్రాంతాల్లో పులుల సంచారంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. కానీ ఈ ప్రాంతానికి పులుల సంచారం కొత్త కాదు. పూర్వం నుంచి పులులు ఈ ప్రాంతంలో సంచరిస్తూనే ఉండేవి. ఊరిలోకి వచ్చి పశువులపై దాడి చేసేవి. కళ్ల ముందే పెంచుకున్న మేకలను ఎత్తుకుపోయేవి. పూర్వం పులులు అన్నీ కలిసి దూవ్ గుట్ట అనే ప్రాంతాన్ని ఆవాస కేంద్రంగా ఏర్పరచుకునేవి అని పెద్దలు చెప్తుండేవారు. దూవ్ అంటే గిరిజన భాషలో పులి అని అర్థం. పులులన్నీ ఆ గుట్ట మీద ఉండేవి కాబట్టి ఆ గుట్టను దూవ్ గుట్ట అనేవాళ్లు. ఆ దూవ్ గుట్ట రానురాను దూగుట్టగా మారిపోయింది. నాలుగురోజుల కిందట మండలంలో అడుగుపెట్టిన పులి కూడా మొదట దూగుట్ట పరిసర ప్రాంతాల్లోకి వచ్చింది. మొదట గ్రామాల దగ్గరల్లోకి వచ్చిన పులి ఇప్పుడు తన రూటు మార్చింది. దట్టమైన అడవుల్లోకి వెళ్తోంది. పులిని కనుక్కోవడం అటవీ శాఖాధికారులకు సవాలుగా మారింది. ఫారెస్టు అధికారులు ఒకవైపు ట్రాప్ కెమెరాలు అమరిస్తే పులి మరోవైపు వెళుతోంది.





పది నాణెం.. చెలా‘మనీ!’

- రూ.10 కాయిన్లను తిరస్కరిస్తున్న వ్యాపారులు, జనం
- ప్రధానంగా వ్యాపారులు తీసుకోక పేరుకుపోయిన నిల్వలు
- బ్యాంకులు, అధికారులతో ప్రత్యేక డ్రైవ్
- అధికారుల టార్గెట్‌తో వ్యాపారస్తులకు భారీగా పది కాయిన్లు అప్పగింత
- ఒక్కసారిగా చలామణిలోకి వచ్చిన కాయిన్లు
- కొనుగోలుదారులకు అధికంగా ఈ కాయిన్లే అప్పగిస్తున్న వ్యాపారులు
- పది కాయిన్లు చెల్లుతాయి : కాకినాడ జిల్లా కలెక్టర్

కార్పొరేషన్ (కాకినాడ)/ఆంధ్రజ్యోతి : కొత్త పది రూపాయల కాయిన్స్ అసలు చెల్లుబాటులో ఉన్నాయా.. లేదా.. అన్నది ప్రతీ ఒక్కరి మనసులో ఉన్న ప్రశ్న. ఎందుకంటే రూ.10 కాయిన్స్ ఏ వ్యాపారులూ ఎవరూ తీసుకోవడం లేదు. వినియోగదారులకు ఇచ్చినా వారూ వద్దని చెప్పేస్తున్నారు. ఇది దాదాపు ఏడాదిన్నర నుంచి జరుగుతున్న తంతు. ఆటో ఎక్కి.. దిగిన తర్వాత రూ.10 కాయిన్ ఇస్తే.. ఇది చెల్లదు అని సమాధానం వస్తుంది. ఏ షాపునకు వెళ్లినా.. పెట్రోల్ బంక్ అయినా, ఛాయ్ దుకాణమైనా.. ఇదే ఆన్సర్. కాస్త అవగాహన ఉన్నవారు.. అరె.. రూ.10 కాయిన్స్ వాడుకలోనే ఉన్నాయి అంటే.. ‘ఏమో మా దగ్గర ఎవరూ తీసుకోవడంలేదు అందుకే మేము కూడా తీసుకోవడం మానేశాం’.. ఇది ఎదురువారి నుంచి తిరిగి వస్తున్న సమాధానం. సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ జారీ చేసే డబ్బులకు మార్కెట్‌లో ఎలాంటి అడ్డంకులు ఉండవు. కానీ పది రూపాయల నాణెం విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. పది రూపాయల నాణెం చెల్లదనే అపోహ ప్రజల్లో చాలా బలంగా ఉంది. వాస్తవానికి ఇది ఎలా మొదలైందో తెలియదు గానీ పది రూపాయల నాణెం చెల్లదనే వాదన జనాల్లో బలంగా నాటుకుపోయింది. ఎలాంటి ఆకృతిలో ఉన్నప్పటికీ పది రూపాయల నాణెం చెల్లుతుందని ఆర్‌బీఐ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది. అందువల్ల పది రూపాయల కాయిన్‌ను నిరాకరించవద్దని స్పష్టమైన ఆదేశాలు సైతం జారీ చేసింది. ఒకవేళ ఈ కాయిన్‌లను నిరాకరిస్తే చట్టప్రకారం, శిక్షార్హులు కూడా అవుతారని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించింది అయినా పాతుకుపోయిన అపోహల కారణంగా పది రూపాయల నాణెం ఇస్తే మాత్రం తీసుకోమని చెప్పేస్తున్నారు. నిజానికి కూరగాయల వ్యాపారులు, చిన్నచిన్న హోటళ్లు, కిరాణా, బడ్డీకొట్టు చిరు వ్యాపారులు చిల్లర నాణేల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాగా నలిగిపోయిన పది రూపాయల నోటైనా తీసుకుంటున్నారే తప్ప పది నాణేలను తీసుకోవడానికి ఆసక్తి చూపించడంలేదు. పెట్రోల్ బంకుల్లో వాహనదారులు రూ.10 నాణేలు ఇచ్చి నా సిబ్బంది తిరస్కరిస్తున్నారు. చిన్నవ్యాపారులు అవగాహన లేక నాణేలు తిరస్కరిస్తున్నారంటే వారిలో ఉన్న భయాలకు అర్థం ఉంది. కానీ కేంద్ర పెట్రోలియం సంస్థల ద్వారా నడిచే పెట్రోల్ బంకుల్లో సైతం తిరస్కరించడం విడ్డూరంగా ఉందని ఆశ్చర్యపోతున్నారు.



పలు డిజైన్లలో పది నాణేలు

2009 మార్చి నుంచి 2017 జూన్ మధ్యకాలంలో 14 సార్లు పది రూపాయల నాణేలను ఆర్‌బీఐ విడుదల చేసింది. ఆయా సందర్భాల్ని బట్టి కాయిన్లను పలు డిజైన్‌లో విడుదల చేసింది. మామూలుగా అయితేగా రూ.10 నోట్ల మార్పిడి ఎక్కువగా జరుగుతుంది. నోట్లు చేతులు మారే కొద్దీ త్వరగా పాడవుతుంటాయి. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు ఆర్‌బీఐ, మిగతా నాణేలతోపాటు రూ.10 నాణేలను ముద్రిస్తోంది.

కొద్దిరోజులుగా కాయిన్ల చలామణీ

కాయిన్ల చలామణీ ఆగిపోవడంతో బ్యాంకుల్లో అవి గుట్టలు గుట్టలుగా నిల్వ ఉండిపోయాయి. దాంతో ఆర్‌బీఐ కూడా జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. తాజాగా నేరుగా అధికారులు కూడా ఈ కాయిన్ల చలామణీ కోసం అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. టార్గెట్లు పెట్టి మరీ బ్యాంకుల నుంచి వ్యాపార సంస్థలకు అప్పగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా నాణేలు పెద్ద ఎత్తున మార్కెట్‌ను ముంచెత్తాయి. డీమార్ట్‌కి వెళ్లినా, లేదా మెడికల్ షాపుకెళ్లినా, ఏదైనా నిత్యావసరాల దుకాణానికి వెళ్లినా ఇప్పుడు తిరిగి ఇచ్చే చిల్లరలో కచ్చితంగా రూ.10 కాయిన్లు ఉండేలా చూస్తున్నారు. వద్దని కొనుగోలుదారులు తిరస్కరించినా, అవి చెలామణీలో ఉన్నాయని సమాధానం ఇస్తున్నారు. అయితే తిరిగి తీసుకోవడంలో మాత్రం వ్యాపారులు చొరవ చూపించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారులు సైతం దృష్టి పెట్టి తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది.

పది నాణెంపై అపోహలు వద్దు..

కలెక్టరేట్(కాకినాడ), అక్టోబరు (ఆంధ్రజ్యోతి) 17: పది రూపాయల నాణెంపై ఎలాంటి అపోహలు వద్దని, ఇవి చెల్లుబాటు అవుతాయని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. ప్రజల్లో పది నాణెం చెల్లుబాటుపై ఉన్న అపోహలను తొలగించడంకోసం ఆర్‌బీఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంకు నేతృత్వంలో కలెక్టరేట్‌లో పది నాణేలను కలెక్టర్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది నాణేన్ని తిరస్కరించవద్దన్నారు. మేనేజర్లు వెంకట సురేష్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.



కాకినాడ వివేకానంద పార్కులోని స్కేటింగ్ రింక్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

నేటి నుంచి కాకినాడలో రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలు

13 జిల్లాల నుంచి 400మంది క్రీడాకారులు హాజరు

కాకినాడ అర్బన్, అక్టోబరు 17: పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 68వ రాష్ట్ర అంతర్ జిల్లాల ఎస్‌జీఎఫ్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ కాకినాడలో శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. కాకినాడ రాజాట్యాంక్ వైఎస్సార్ స్కేటింగ్ రింక్‌లో పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు స్కూల్‌గేమ్స్ జిల్లా కార్యదర్శి జార్జి తెలిపారు. అండర్-11, 12, 17 విభాగాల్లో జరిగే పోటీలకు 13 జిల్లాల నుంచి 400 మంది క్రీడాకారులు హాజరవుతున్నారు. ఈనెల 18 నుంచి 20 వరకు పోటీలు నిర్వహిస్తారన్నారు. ప్రారంభోత్సవానికి కలెక్టర్ షాన్‌మోహన్, డీఈవో పి.రమేష్‌లు పాల్గొంటారని తెలిపారు.

విరిసిన హరివిల్లు



కాకినాడ సమీపంలోని ఉప్పాడ రహదారిలో సముద్రతీర ప్రాంతం వద్ద గురువారం ఆకాశంలో హరివిల్లు కనిపించిన దృశ్యం. - స్టాఫ్ ఫొటోగ్రాఫర్/కాకినాడ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 16,449 మంది ఓటర్లు

వచ్చే నెల 6న తుది జాబితా

కలెక్టరేట్(కాకినాడ), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 16,449 మంది ఓటుకోసం దరఖాస్తు చేసుకున్నారు. దీనిలో 13,678 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితాను గతంలోనే ప్రచురించారు. ఈనెల 15వ తేదీ వరకు మరో 2771మంది ఉపాధ్యాయులు ఓటుకోసం దరఖాస్తు చేసుకోవడంతో ఆ సంఖ్య 16,449కి చేరుకుంది. ఈ నేపథ్యంలో 2771 మంది ఉపాధ్యాయుల దరఖాస్తులను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిశీలించిన తర్వాత ఓటరు జాబితాలో నమోదు చేస్తారు. వచ్చేనెల 6న ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఓటర్ల తుది జాబితా ఆరు జిల్లాల్లో ప్రచురించి అభ్యంతరాలు స్వీకరిస్తారు.



అండర్-15 జాతీయ చెస్‌కు ఎంపికైన యశస్వి

సర్పవరం జంక్షన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ పి.వెంకటాపురం కేంద్రీయ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థి సూరాడ యశస్వి సత్యగంగాధర్ అండర్-15 జాతీయ చెస్ పోటీలకు ఎంపికయ్యాడు. గుంటూరులో ఈనెల 15 నుంచి 17దాకా నిర్వహించిన అండర్-15 చెస్ ఓపెన్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి ప్రథమస్థానంలో నిలిచాడు. దీంతో త్వరలో తమిళనాడులో జరిగే జాతీయస్థాయి అండర్-15 చెస్ ఓపెన్ టోర్నమెంట్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికయ్యాడు. ఇటీవల గుజరాత్ అహ్మదాబాద్‌లో నిర్వహించిన 53వ కేంద్రీయ విద్యాలయాల 2024-25 జాతీయస్థాయి చెస్ టోర్నమెంట్‌లో సత్తాచాటి గోల్డ్ మెడల్ సొంతం చేసుకున్నాడు. జాతీయస్థాయి చెస్ టోర్నమెంట్‌కి ఏపీ నుంచి ఎంపికైన సత్య గంగాధర్‌ను కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.శేఖర్ అభినందించారు.

పోటీలకు క్రీడాకారుల ఎంపిక

వేళంగి(కరప), అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆటల పోటీలకు వేళంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు క్రీడాకారులు ఎంపికైనట్టు హెచ్‌ఎం జి.భారతి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన వివిధ అథ్లెటిక్స్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు దుర్గాప్రసాద్, రాంబాబు, వీరమణికంఠ, భగవాన్, అభిరామ్, మనీషా, వీరేంద్ర, ప్రవీణ్ జోష్, వీరదుర్గ, సాయిరితిక, వరలక్ష్మి, లక్ష్మీదీప్తి, సాయిసుధ ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఈనెల 24 నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో వీరంతా పాల్గొంటారని వివరించారు. ఎంపికైన క్రీడాకారులు, తర్ఫీదునిచ్చిన పీడీ సీహెచ్ కృష్ణలను పలువురు ప్రముఖులు అభినందించారు.





పాపన్న విగ్రహం వద్ద కూర్చున్న మహిళలు.. తాడిపర్రులో ఇరువర్గాలను శాంతింపజేస్తున్న అధికారులు

సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహం వద్ద వివాదం

- తాడిపర్రులో ఉద్రిక్తత
- విగ్రహం ముసుగు తొలగింపు
- రెండు సామాజిక వర్గాల మధ్య వివాదం
- శాంతింపజేసిన అధికారులు

నిడదవోలు (ఉండ్రాజవరం), అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ముసుగు తొలగింపుతో రెండు సామాజిక వర్గాల మధ్య గురువారం ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తాడిపర్రులో సుమారు రెండేళ్ల కిందట గౌడ సామాజిక వర్గీయులు గ్రామంలోని అజ్జరం రోడ్డులో సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అప్పుడు ఈ విగ్రహం ఏర్పాటును కాపు సామాజిక వర్గం వ్యతిరేకించడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. అప్పటి నుంచి గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉంది. ఈ నేపథ్యంలో విజయదశమి ఉత్సవాల ముగింపు సందర్భంగా గ్రామంలో అమ్మవారి ఊరేగింపులో చెలరేగిన ఘర్షణలో కోపోద్రిక్తులైన గౌడ వర్గానికి చెందిన మహిళలు బుధవారం పాపన్న గౌడ్ విగ్రహానికి ఉన్న ముసుగును తొలగించినట్టు సమాచారం. అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటనతో అధికారులు అప్రమత్తమై 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడడంతో గ్రామంలో పీస్ కమిటీని ఏర్పాటు చేశారు. విగ్రహం వద్ద పెట్రోలు సీసాలు చేతపట్టి మహిళలు చేస్తున్న నిరసనను ఆర్డీవో రాణి సుస్మిత శాంతింపజేశారు. ఇరువర్గాలతో దఫదఫాలుగా చర్చలు జరిపారు. 144 సెక్షన్ అమలులో ఉండగా విగ్రహం ముసుగును తొలగించడం నేరమని చెప్పారు. సుదీర్ఘ మంతనాల అనంతరం పాపన్నగౌడ్ విగ్రహం చుట్టూ గుడ్డను కట్టి సమస్యను పరిష్కరించారు. సుమారు 18 నెలలుగా ఈ వివాదం కొనసాగుతోంది. ఎట్టకేలకు గురువారం రాత్రికి సమస్యను అధికారులు ఒక కొలిక్కి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివివి రామారావు, ఎస్ఐ జి.శ్రీనివాసరావు వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.

సత్యదేవుడి సాక్షిగా ఒక్కటైన 150 జంటలు

అన్నవరం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో గురువారం నూత న దంపతులతో సందడి నెలకుంది. బుధవారం రాత్రి 8.30, 12.30 ముహూర్తాలలో దేవస్థానంలో సత్యదేవుడి సాక్షిగా 150 జంటలు ఒక్కటయ్యాయి. వీరితోపాటుగా వివిధ ప్రాంతాలలో వివాహం చేసుకున్న జంటలు స్వామివారి వ్రతమాచరించుకున్నారు. వీరికి ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. సుమారు 500 కొత్తజంటలు వివిధ సమయాలలో సత్యదేవుడి వ్రతమాచరించుకున్నారు. గురువారం ఒక్కరోజు వివిధ విభాగాల ద్వారా స్వామివారికి రూ.40 లక్షలు ఆదాయం లభించింది.


సత్యదేవుడి వ్రతాలాచరిస్తున్న నూతన దంపతులు

వినాయక సదన్‌కు రూ.3లక్షలు విరాళం

అయినవిల్లి, అక్టోబరు 17ఆంధ్రజ్యోతి): అయినవిల్లిలో వినాయక సదన్‌లో ఒక వసతి గది ఆధునికీకరణకు గురువారం అయినవిల్లికి చెందిన మద్దింశెట్టి బ్రహ్మయ్య కుమార్తె నల్లం లక్ష్మీనరసయమ్మ, భర్త బాలకృష్ణారావు పేరున వారి సంతానం రూ.3లక్షలు విరాళం అందజేశారు. వీరికి ఆలయ ప్రధానార్చకులు అయినవిల్లి సూర్యనారాయణమూర్తి వేదాశీర్వచనం అందజేసి శేషవస్త్రంతో సత్కరించి శ్రీస్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దాతను అభినందించారు.


దాతకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

భక్తుడికి దేవస్థానం కాంట్రాక్టు ఉద్యోగి టోకరా

● నకిలీ గదుల రసీదుతో మోసం

అన్నవరం, అక్టోబరు 17: అన్నవరం దేవస్థానంలో ఒక కాంట్రాక్టు ఉద్యోగి నకిలీ గదుల బుకింగ్ రసీదుతో టోకరా వేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఒక పెండ్లి బృందానికి బుధవారం జూన్ నెల 26న బుకింగ్ చేసుకున్న హరిహరసదన్ సత్రంగది రిజర్వేషన్ గది రసీదును ఎడిట్‌చేసి అక్టోబరు 16న బుకింగ్ చేసినట్లు పెళ్లిబృందానికి సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయ గుమస్తా సంతకాన్ని ఫోర్జరీ చేసి అందివ్వడంతో పెళ్లి బృందం ఆ రసీదుతో సత్రం వద్దకు వెళ్లగా స్కాన్ కాకపోవడంతో పెళ్లిబృందం అవాక్కయ్యారు. దీంతో వారు ఈవో కార్యాలయంలో ఫిర్యాదుచేయగా దళారీని పట్టుకుని స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని ఈవో సూచించారు. పెళ్లి బృందం ఇబ్బందిపడకుండా కరెంటు బుకింగ్ ద్వారా అద్దెతీసుకుని సత్రం గది కేటాయించారు. దీనిపై కంప్యూటర్ వ్యవహారాలు చూసే ఉద్యోగి రమేష్ ఇది హ్యాక్ చేయడంకాదని ఏరోజు బుకింగ్‌కు ఆరోజు స్కాన్ చేస్తేనే సిస్టమ్ తీసుకుని గది కేటాయిస్తారన్నారు.

అండర్ - 14 బాలురు, బాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపికలు

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫుట్‌బాల్ గ్రౌండ్స్‌లో గురువారం ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా అండర్ 14 బాలురు, బాలికల జట్టు ఎంపికలు జరిగాయి. 90మంది బాలురు, 40 మంది బాలికలు హాజరయ్యారు. డీవైఈవో నారాయణరావు, ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి స్వామి, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి సుంకర నాగేంద్ర కిషోర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమణమూర్తి, జిల్లా వ్యాయామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏవీడీ ప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

దిగిరాని వంట నూనెల ధరలు



● బహిరంగ మార్కెట్లో సన్‌ఫ్లవర్ ప్యాకెట్ రూ.140, పామాయిల్ రూ.125
● మొక్కుబడిగా తగ్గింపు ధరల ప్రత్యేక కౌంటర్లు
● ఎస్‌వీ మార్కెట్, రైతు బజార్ ప్రత్యేక కౌంటర్లకు ఆదరణ శూన్యం

రాజమహేంద్రవరంఅర్బన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్లో వంటనూనెల ధరలునేలకు దిగిరావడంలేదు. ఆయిల్ దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం 27.5శాతం మేర కస్టమ్స్ డ్యూటీ విధించడంతో ఆయిల్ ధరలు ఒక్కసారిగా భగ్గుమన్న సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ధరల నియంత్రణ చర్యలకు పూనుకున్నా ఆశించిన ప్రయోజనం అందడంలేదు. వారం రోజుల క్రితం ఒకటి, రెండుచోట్ల సన్‌ఫ్లవర్, పామాయిల్ తగ్గింపు ధరల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినా పెద్దగా ప్రయోజనం లేదనే అభిప్రాయం జనాల్లో వ్యక్తమవుతోంది. నేటికీ సెమీ హోల్‌సేల్, మధ్యస్థ, చిన్న కిరాణా షాపుల్లోని ఆయిల్ ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు సతమతమవుతున్నారు. రిటైల్ బహిరంగ మార్కెట్లో 910 గ్రాముల సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ధర రూ.136 నుంచి రూ.140లకు విక్రయిస్తుంటే, 850 గ్రాముల పామాయిల్ ప్యాకెట్ రూ.125ల ధర ఉంది. ఆయిల్ ధరలను నియంత్రించడానికి జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టినా అవి ప్రజలకు ఏ మాత్రం ఉపశమనం కల్గించడంలేదు. ధరలను నియంత్రించడం కోసం ఇటీవల ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఎస్‌వీ హోల్‌సేల్ మార్కెట్, కంబాలచెరువు సమీపంలోని నటరాజ్ రైతు బజార్‌లో తగ్గింపు ధరల కౌంటర్లు ప్రారంభించారు. సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు, అధికారులు ఎంతో అట్టహాసంగా వీటిని ప్రారంభించారు. ఈ ప్రత్యేక కౌంటర్లలో 910 గ్రాముల సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124లకు, 840 గ్రాముల పామాయిల్ రూ.110లకు విక్రయిస్తున్నారు. తెల్లరేషన్‌కార్డుదారులకు నెలకు మూడు పామాయిల్ ప్యాకెట్లు, ఒక సన్‌ఫ్లవర్ ఆయిల్ విక్రయిస్తున్నారు. ఈ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినా రిటైల్ మార్కెట్లో దీని ప్రభావం ఏ మాత్రం లేదనే చెప్పాలి. ధరల మోత మోగుతూనే ఉంది.

నామమాత్రంగా విక్రయాలు

ఎస్‌వీ హోల్‌సేల్ మార్కెట్, నటరాజ్ రైతుబజార్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో సన్‌ఫ్లవర్, పామాయిల్ విక్రయాలు నామమాత్రంగా జరుగుతున్నాయి. పెద్దగా స్పందన కనిపంచడం లేదు. ఎస్‌వీ హోల్‌సేల్ మార్కెట్ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఊరికి దూరంగా ఉన్నట్టు ఉంటుంది. ఇక్కడే ఎక్కువ మంది హోల్‌సేల్ ఆయిల్ డీలర్లు ఉన్నారు. దీంతో ఆయా హోల్‌సేల్ షాపుల్లోనే తగ్గింపు ధరల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. కానీ, ఈ హోల్‌సేల్ మార్కెట్ సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి చాలా దూరంగా ఉండడం ప్రజలకు భారంగా మారింది. రైల్వేస్టేషన్ ఏరియా, కంబాలచెరువు, కోటిలింగాలపేట, స్టేడియంఏరియా, క్వారీమార్కెట్ ఏరియా, లాలాచెరువు వంటి ప్రాంతాల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎక్కువమంది ఉంటారు. వీళ్లు అంత దూరం వెళ్లి నూనెలు కొనాలంటే వ్యయప్రయాసలు పడాల్సి ఉంటుంది. దీంతో ఆయిల్ ధరలు భారమైనా వీరంతా స్థానికంగా ఉండే కిరాణా షాపులను ఆశ్రయించాల్సి వస్తోంది. నటరాజ్ రైతు బజార్‌లోని కౌంటర్‌లోనూ నామమాత్రంగానే ఆయిల్ విక్రయాలు జరుగుతున్నాయి. కౌంటర్ ప్రారంభం రోజున పామాయిల్ ఒక బాక్సు, సన్‌ఫ్లవర్ ఒక బాక్సు తీసుకొచ్చారు. ఒక్కో బాక్సులో 16 ప్యాకెట్లు ఉంటాయి. పామాయిల్ ప్యాకెట్లు అమ్ముడుపోగా, సన్‌ఫ్లవర్ ప్యాకెట్లు నేటికీ ఇక్కడ విక్రయిస్తున్నారు. మెయిన్‌రోడ్డు, జాంపేటలోనూ ఒక్కో కౌంటరు ఏర్పాటు చేసినట్టు చెబుతున్నా అవి ఎక్కడున్నాయనేదానిపై ప్రజలకు సమాచారం లేదు. అన్ని రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తే ధరలు కొంతలో కొంతైనా అదుపులోకి వస్తాయని ప్రజలు భావిస్తున్నారు.



ప్రభుత్వ ప్రత్యేక కౌంటర్లలో ధరలు

తగ్గింపు ధరలకు విక్రయాలపై వ్యాపారుల్లో నిరాసక్తత

ఇదిలావుంటే తగ్గింపు ధరలకు పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ విక్రయాలపై హోల్‌సేల్ వ్యాపారుల్లో తీవ్ర నిరాసక్తత కనిపిస్తోంది. ఇన్‌వాయిస్ కంటే తక్కువ ధరలకు విక్రయించాల్సి రావడమే దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటువిషయంలో అధికారులు తమను బలవంతంగా ఒప్పించారనే భావన ఆయిల్ వ్యాపారుల్లో వ్యక్తమవుతోంది. ఇన్‌వాయిస్ ధరల కంటే తక్కువ ధరకు ఆయిల్ విక్రయించడంవల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని, ఒక్కో పామాయిల్ ప్యాకెట్‌పై రూ.9 నుంచి రూ.10లు, సన్‌ఫ్లవర్ ప్యాకెట్‌పై రూ.5 నుంచి రూ.6లు నష్టపోతున్నామని వ్యాపారులు చెబుతున్నారు. ఇలా నష్టం ఎంతకాలం భరించి విక్రయించగలమని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయిల్ ఇంపోర్టర్స్ (దిగుమతిదారులు) ఇన్‌వాయిస్‌లో ధరలు తగ్గిస్తే ఆమేరకు తాము ఎలాంటి లాభం ఆశించకుండా ప్రజలకు విక్రయించగలమని, ఇన్‌వాయిస్ కంటే తక్కువ ధరకు అమ్మాలంటే భారంగానే ఉందని హోల్‌సేల్ వ్యాపారి ఒకరు వాపోయారు.

లిక్విడ్ గంజాయి స్వాధీనం

● అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

మోతుగూడెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మల్కాన్ గిరిజిల్లా దిసరిగూడ గ్రామం నుంచి భద్రాచలానికి అక్ర మంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని మోతుగూడెం ఎస్‌ఐ కె.శివకుమార్, సిబ్బంది గురువారం అరెస్టు చేశారు. జీకే వీధి మండలానికి చెందిన పాంగి సంతోష్ దిసరిగూడ నుంచి రెండు కిలోల లిక్విడ్ గంజాయిని భద్రాచలానికి తరలిస్తున్నాడు. పొల్లూరు గ్రామ శివారున గల దారాలమ్మ ఆలయంవద్ద సంతోష్‌ను పోలీసులు పట్టుకున్నారు. దీని విలువ రూ.5లక్షలు ఉంటుందని ఎస్‌ఐ శివనారాయణ తెలిపారు. అతడి మొబైల్ సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో ఏఎస్‌ఐ రాజేశ్వరరావు, హెచ్‌సీ రవిచంద్ర, పీసీఎస్ నిబంధనరావు, ఎస్‌ఆర్‌కె రాజు, ఏఆర్ సిబ్బంది ఉన్నారు.

గండేపల్లిలో 14.5 కిలోల గంజాయి పట్టివేత


గంజాయి పట్టుకున్న పోలీసులు

గండేపల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): గండేపల్లి గ్రామ శివారున జాతీయరహదారి మీదుగా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గురువారం గండేపల్లి పోలీసులు పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు గండేపల్లి ఎస్‌ఐ యువి శివనాగబాబు తనిఖీలు చేయగా మోటారు సైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు గంజాయి తరలిస్తుండడాన్ని గుర్తించారు. దీనిపై వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 14.5 కేజీల గంజాయి, మోటారుసైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. గంజాయి విలువ రూ.72,500 ఉంటుందన్నారు. పల్నాడు జిల్లాకు చెందిన కేతవత్ స్వామినాయక్, మామిళ్లపల్లి బాలగణేష్‌ను గండేపల్లి డిప్యూటీ తహసీల్దార్ దివ్య భారతి సమక్షంలో అరెస్టు చేశామన్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఎస్‌ఐ శివనాగబాబును అభినందించారు.

చోరీపై కేసు నమోదు

గండేపల్లి, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): బంగారం, నగదు చోరీపై కేసు నమోదు చేసినట్లు గండేపల్లి పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలో బొర్రంపాలెం గ్రామానికి చెందిన మంగిన వీర వెంకటేశ్వరరావు తన కుటుంబంతో హైదరాబాద్‌లో ఉపాధి నిమిత్తం ఉంటున్నాడని అయితే అతని సొంత ఇల్లు బొర్రంపాలెంలో ఉంది. వెంకటేశ్వరరావు హైదరాబాద్ నుంచి ఈనెల మొదటివారంలో వచ్చి దివ్యాంగ పెన్షన్ తీసుకుని హైదరాబాద్ వెళ్లినట్లు తెలిపారు. గురువారం వెంకటేశ్వరరావు ఇంటి తలుపుల తాళాలు పగలకొట్టి ఉండటంచూసి చుట్టుప్రక్కల వారు ఈ విషయాన్ని వెంకటేశ్వరరావుకు తెలిపారు. మల్లిపల్లిలో ఉంటున్న అతని మరదలు వరలక్ష్మి వచ్చి ఇంట్లో చూడగా బీరువాలో దాచుకున్న సుమారు లక్షరూపాయల విలువ చేసే బంగారు వస్తువులు, రూ.20వేలు నగదు దొంగలించారని గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్‌ఐ యూవీ శివనాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనన మరణాల్లో ఒక్కటిగానే...

హైదరాబాదులో రసాయనాల ట్యాంకులో పడి దొంతికుర్రు కవలలు మృతి


రామ్, లక్ష్మణ్(ఫైల్)

కాట్రేనికోన, అక్టోబరు(ఆంధ్రజ్యోతి): తల్లి గర్భం నుంచి నిమిషాల వ్యవధిలో ఈ భూమిపైకి వచ్చారు. 32 ఏళ్ల తర్వాత నిమిషాల వ్యవధిలోనే ఈ భూమిని వదిలి మృత్యుఒడిలోకి చేరుకున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం దొంతికుర్రుకు చెందిన కవలల వీడని బంధం. దొంతికుర్రుకు చెందిన వస్కా సత్యనారాయణ, సీతమ్మలకు నలుగురు కుమారులు. ఇద్దరి తర్వాత కవలలు జన్మించారు. ఉపాధి కోసం కవల సోదరులు రామ్, లక్ష్మణ్(32) హైదరాబాద్ వెళ్లారు. గుండ్లపోచంపల్లిలో ఉంటూ కూలిపనులు చేసుకుని పొట్ట పోసుకుంటున్నారు. ఈనెల 16న జీడిమెట్ల పారిశ్రామికవాడలోని మూతపడిన సాబూరి ఫార్మా ప్రైవేటు సంస్థలో ఫ్యాబ్రికేషన్ పనులకు వెళ్లారు. ఒక షెడ్‌కు ఉన్న పైప్‌లను తొలగిస్తుండగా రామ్ అదుపు తప్పి కింద ఉన్న రసాయనాల ట్యాంకులో పడిపోయాడు. రామ్ ఉక్కిరిబిక్కిరి అవుతుండగా అతడిని కాపాడేందుకు వెంటనే లక్ష్మణ్ ఆ సంపులోకి దిగాడు. స్పృహ కోల్పోయిన రామ్‌ను బయటకు తీసిన లక్ష్మణ్ సైతం నోట్లో నుంచి నురగలు కక్కుకుంటూ పడిపోయాడు. వీరిద్దరినీ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అప్పటికే రామ్, లక్ష్మణ్‌లు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. పుట్టుకలోను, మృత్యువులోను వీడని ఈ అన్నదమ్ముల అనుబంధాన్ని గ్రామస్తులు గొప్పగా చెప్పుకుంటున్నారు. దొంతికుర్రులో రామ్, లక్ష్మణ్‌ల మృతితో విషాదం నెలకొంది. పదేళ్ల క్రితం ఉపాధి కోసం కలిసి వెళ్లిన సోదరులు కలిసే ఈ లోకాన్ని వీడటాన్ని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

జొన్నాడలో 40కాసుల బంగారు ఆభరణాల చోరీ

ఆలమూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడలో ఇంటి తలుపులు పగులగొట్టి ఇంట్లోని 40కాసుల బంగారు ఆభరణాలను దొంగిలించారు. ఈమేరకు ఆలమూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు వివరాలు ఇలా ఉన్నాయి. జొన్నాడకు చెందిన చిటికెన సోమరాజు తన భార్య అనారోగ్య కారణంగా ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లారు. ఎప్పటిలాగే పనిమనిషి ఇంటిని శుభ్రం చేయడానికి రావడంతో తలుపులు పగులగొట్టి ఉన్నాయి. దీంతో ఆత్రేయపురం గ్రామానికి చెందిన జానా మారుతిశివరామ్ ఇచ్చిన ఫిర్యాదులో ఇంట్లో 40 కాసుల బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు పేర్కొన్నారు. ఈమేరకు రావులపాలెం సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్‌ఐ ఎం.అశోక్, క్లూస్ టీం ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయిని తరలిస్తున్న తమిళనాడు ముఠా అరెస్టు

విజయవాడ, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి) : కాకినాడ జిల్లా తుని నుంచి తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను పటమట పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 145 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద ఉన్న నాటు తుపాకీని సీజ్ చేశారు. తమిళనాడులోని చెన్నై పద్మనాభనగర్‌కు చెందిన రమేష్ వినేష్‌కుమార్, రాణిపర్తి జిల్లా మేళకుప్పం ప్రాంతానికి చెందిన కుమారన్ మరిమూర్తి స్నేహితులు. వారు చెన్నై నుంచి బుధవారం ఉదయం బయలుదేరి తునికి చేరుకున్నారు. విశాఖపట్నం నుంచి వచ్చిన ముఠా వారికి తుని వద్ద గంజాయిని అంద జేసింది. ఈ సరుకును చెన్నైకి తీసుకెళ్లి విక్రయించా లనుకున్నారు. దీనికి వారం రోజులు ముందుగా వారు ఇదే స్కెచ్‌ను అమలు చేశారు. తుని నుంచి గంజాయిని తీసుకెళ్లి చెన్నైలో విక్రయించారు. విశాఖ ముఠా నుంచి రెండు కిలోల గంజాయిని రూ.9 వేలకు కొనుగోలు చేశారు. దాన్ని చెన్నైలో రూ.20 వేలకు విక్రయిం చారు. వారం రోజుల క్రితం వేసిన స్కెచ్ ఫలించ డంతో వారు బుధవారం ఉదయం అక్కడి నుంచి తునికి వచ్చారు. అక్కడ నుంచి గంజాయిని కారులో తరలిస్తుండగా సమాచారం రావడంతో పటమట పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు రామవర ప్పాడు రింగ్ వద్ద గురువారం తనిఖీలు నిర్వహిం చారు. వినేష్, కుమారన్ వద్ద గంజాయిని గుర్తిం చారు. వాహనాన్ని తనిఖీ చేస్తుండగా వారి వద్ద నాటు తుపాకీ ఉంది. దీనితోపాటు 145 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ప్రస్తుతం వారిని విచారిస్తున్నారు. బిహార్‌లో ఈ తుపాకీనికి కొనుగోలు చేసినట్టు వినేష్ అంగీ కరించాడు. వినేష్ స్వగ్రామంలో వడ్డీ వ్యా పారం చేసేవాడు. అప్పటికే ఈ వ్యాపారంలో ఉన్నవారు వినేష్‌ను అడ్డుకున్నారు. వారి నుంచి రక్షించుకో వడానికి ఈతుపాకీని కొనుగోలు చేశానని వినేష్ పోలీసులకు వివరించినట్టు తెలిసింది.

గుండెపోటుతో తూర్పు డీపీవో మృతి

● గ్యాస్ నొప్పి అనుకుని ప్రభుత్వ ఆసుపత్రికి
● తెల్లవారుజామున ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు
● ఉదయం 6 గంటలకు మృతి


డీపీవో మృతిపై సంతాపం తెలుపుతున్న కలెక్టర్, జేసీ తదితరులు


డీపీవో శ్రీనివాసరావు

రాజమహేంద్రవరం రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ అధికారి బి.శ్రీనివాసరావు(58) గురువారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. బుధవారంరాత్రి 11గంటల సమయంలో గ్యాస్ నొప్పిగా ఉందని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు.ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో డెల్టా ఆసుపత్రికి తరలించారు. ఒక స్టంట్ పూడుకుపోవడంతో ఉదయం 6గంటలకు మృతిచెందినట్టు ఆసుపత్రి యాజమాన్యం కుటుంబీకులకు చెప్పారు. దీంతో కుటుంబీకులు ఆసుపత్రి యాజమాన్యంతో కాసేపు వాగ్వాదానికి దిగారు. మరో రెండు స్టంట్‌లు ఉండడంతో ఒకటి పూడుకుపోయిన వైద్యం అందిస్తే బతికే వారని బోరుమన్నారు. వైద్య సక్రమంగా అందకపోవడంతోనే మృతిచెందిన ఆరోపించారు. గతంలో రెండుసార్లు గుండెపోటు వచ్చింది. మూడు స్టంట్‌లు పడ్డాయి. విశాఖపట్నంలో సమగ్ర శిక్ష అడిషనల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లాకు వచ్చారు. సెప్టెంబరు 30వ తేదీన జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆగస్టు నెలలో ఒక కుమార్తెకు రాజమహేంద్రవరం రూరల్ ఎంపీడీవో శ్రీని వాస్ కుమా రుడికి ఇచ్చి వివా హం జరిపిం చారు. ఈ నేప థ్యంలో ఆయన జిల్లాకు డీపీవోగా వచ్చినట్టు సమాచారం. ఆయన ఇద్దరు కుమార్తెలు డెంటి స్టులుగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన రాజమహేం ద్రవరం హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్నారు. గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పలు శాఖల్లో విధులు నిర్వహించారు.డీపీవో భౌతికకా యాన్ని వైజాగ్‌కు తరలించారు.

డీపీవో మృతి బాధాకరం : కలెక్టర్

జిల్లా పంచాయతీ అధికారి మృతి ఎంతో బాధాకరమని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. డెల్టా ఆసుపత్రికి కలెక్టర్ వెళ్లి శ్రీనివాసరావు పార్థివ దేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.అనంతరం కలెక్టరేట్ సమావేశమందిరంలో శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపారు. నిబద్ధత కలిగిన అధికారిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించ డం ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి పనులు చేపట్టేందుకు ఎపుడూ ముందుండేవారన్నారు.జేసీ చిన్నరాముడు, డీఆర్‌వో జి.నరసింహులు,ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్, డీసీవో శ్రీరాములు, సీపీవో అప్పలకొండ, పలువురు జిల్లా అధికారులు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

వైద్య రంగంలో ఫిజియో థెరపీ కీలకం

●మెడికల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ డాక్టర్ రఘునందన్


ఎస్పీ నరసింహ కిషోర్‌ను సత్కరిస్తున్న యాజమాన్యం

రాజానగరం, అక్టోబరు 17: వైద్య రంగంలో ఫిజియో థెరపీ కీలకపాత్ర పోషిస్తుందని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్(అకాడమిక్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డాక్టర్ జి.రఘునందన్ అన్నారు. జీఎస్‌ఎల్ ఫిజియో థెరపీ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో రాజానగరంలోని జీఎస్‌ఎల్ మెడికల్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కాన్వొకేషన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి, వైద్య విద్యార్థులకు పలు సూచనలు, సలహా లు అందించారు. యువ వైద్యులు వైద్య వృత్తిలో రోగులకు మెరుగైన సేవలందిస్తూ జీవితంలో ఉన్న త శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మరో ముఖ్యఅతిథి జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ.. ఉపశమనంతోపాటు రోగులకు మనోధైర్యాన్ని ఇస్తుందన్నారు. తమ వద్దకు వచ్చే రోగు లమెడికల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ డాక్టర్ రఘునందన్‌కు సేవాదృక్పథంతో సేవలందించాలని సూచించారు. మరో ముఖ్యఅతిథి, సినీనటుడు, ఎర్గోనామిక్, కార్పొరేట్ /వెల్‌నెస్ ట్రైనర్, యోగా అండ్ స్ట్రెస్ థెరపిస్ట్ డాక్టర్ భద్రం మాట్లాడుతూ రోగులకు సేవలందించడంలో ఏవిధమైన పక్షపాతం లేకుండా దయాగుణంతో మెలగా లని యువ వైద్యులకు సూచించారు. అనంతరం ఫిజియోథెరపీ వైద్య విద్యనభ్యసించిన యువ వైద్యులకు పట్టాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా తొలుత ముఖ్యఅతిథులను జీఎస్‌ఎల్ యాజమాన్యం ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేసింది. కార్యక్ర మంలో జీఎస్‌ఎల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చీఫ్ పాట్రన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, చైర్‌పర్సన్ డాక్ట ర్ గన్ని కాసింబి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గన్ని సందీప్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గన్ని సాధిక, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ గురునాథ్, సూపరింటెండెంట్ టీవీఎస్‌పీ మూర్తి, స్వంతంత్ర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ సూప రింటెండెంట్ డాక్టర్ ఎన్.వేణుగోపాల్, జీఎస్‌ఎల్ ట్రస్టు డైరెక్టర్ డాక్టర్ తరుణ్, వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కలవచర్లలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు

● అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి
● వాహనాలను స్వాధీనం చేసుకున్న అధికారులు

రాజానగరం, అక్టోబరు 17: రాజానగరం మండలం కలవచర్ల పోలవరం కాలువగట్టుపై అక్రమంగా గ్రావెల్, మట్టి తవ్వకాలు సాగిస్తున్న లారీలు, యంత్రాన్ని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా బుధవారం అర్ధరాత్రి దాడిచేసి పట్టుకున్నారు. సంబంధిత అధికారు లు, పోలీసులతో ఫోన్‌లో మాట్లాడి సంఘటనా స్థలానికి రప్పించి వాహనాలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా అధికార పార్టీ అండదండలో అక్రమంగా పోలవరం సాయిల్ బ్యాంకుకు సంబంధి ంచిన గ్రావెల్, మట్టి తరలిస్తున్నారన్నారు. నియోజక వర్గంలో ఎక్కడచూసినా అవినీతి, అక్రమాలు తప్ప అభివృద్ధి కానరావడం లేదన్నారు. అధికార పార్టీ కనుస న్నల్లోనే ఈ అక్రమ దందా జరుగుతోందని ఆరోపించారు. కలెక్టర్, మైనింగ్ శాఖాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈవిషయమై సమగ్ర విచారణ జరిపించాలని విజిలెన్స్ అధికారులకు, పోలవరం ప్రాజెక్టు అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తానని రాజా పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జక్కంపూడి గణేష్, అడబాల చిన బాబు, ప్రగడ చక్రి, దాట్ల రఘు, ఎర్ని ప్రసాద్, సుంకర శ్రీను తదితరులున్నారు.


కలవచర్లలో సంఘటనా స్థలంలో అధికా రులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

20న స్వర ప్రభంజనం

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : ఆనం కళాకేంద్రంలో ఈ నెల 20న సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు దొండపాటి సుబ్రహ్మణ్యం తెలిపారు. శోభన్‌బాబు కల్చరల్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో గాయని కోరుకొండ ప్రభ నిర్వహిస్తారన్నారు. పలువురు గాయనీగాయకులు పాల్గొంటారన్నారు.



దుర్గాదేవి ఊరేగింపు

దేవరపల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): శరన్నవ రాత్రుల ముగింపు సందర్భంగా గురువారం దేవరపల్లిలో పల్లపువీధి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మను ప్రత్యేక వాహనంపై ఊరేగించారు.

వాల్మీకి జయంతి



రాజమహేంద్రవరంలో వాల్మీకి జయంతి వేడుకలు

రాజమహేంద్రవరం సిటీ/రూరల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ ప్రశాంతి, జేసీ ఎస్.చిన్నరాముడు, డీఆర్వో జి.నరసింహులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి బి.శశాంక, గిరిజన సంక్షేమాధికారి కే.జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం అర్బన్/కల్చరల్: స్థానిక ఆర్ట్స్ కళాశాల, ఎస్‌కేవీటీ, ఆదిత్య కళాశాలల్లో వాల్మీకి జయంతి నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాల్మీకి స్ఫూర్తితో ఆదర్శప్రాయంగా నిలవాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే అన్నారు. ఈ లోకం ఉన్నంత వరకు వాల్మీకి మహర్షి రచించిన రామాయణం సజీవంగా నిలిచిపోతుందని ఆదిత్య తెలుగు శాఖాధిపతి రమాదేవి అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగాధిపతి పీఏ సత్యనారాయణ, అధ్యాపకులు బి.సుబ్బలక్ష్మి, జి.భవానీ, ప్రభల శ్రీవల్లి, నాట్యాచార్యుడు సప్పా దుర్గాప్రసాద్, బత్తుల సాయిబాబా, కె.సత్యనారాయణమూర్తి, పీవీబీ.సంజీవరావు, శ్రీనివాసరావు, ఎస్.రాజ్‌కుమార్,పల్లి సుధ పాల్గొన్నారు.

ఆర్‌సీహెచ్ వెబ్‌సైట్‌లో అప్‌డేటేషన్
వేగవంతం చేయాలి

దివాన్‌చెరువు, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): మాతాశిశు సంరక్షణ(ఆర్‌సీహెచ్) వెబ్‌సైట్‌లో అప్‌డేటేషన్ వేగవంతం చేయాలని డీపీహెచ్‌ఎన్ వసంతలక్ష్మి సూచించారు. పాలచర్ల పీహెచ్‌సీని గురువారం టాస్క్‌ఫోర్స్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పరిధిలో గర్భిణుల నమోదు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పనితీరుపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ బృంద సభ్యులు రామకృష్ణ, సంధ్యారెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికార్లు బెనడిక్ట్, శ్రీరాణి తదితరులు పాల్గొన్నారు.

ఇన్వర్టర్ అందజేత



బిక్కవోలు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కొంకుదురు ఉన్నత పాఠశాలకు పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కంబంపాటి అప్పారావు తన భార్య అన్నపూర్ణ జ్ఞాపకార్థం ఇన్వర్టర్, పన్నెండు తాళం కప్పలను గురువారం బహూకరించారు. వీటిని హెచ్‌ఎం ఎం.శ్రీనివాస్‌కు అప్పగించారు.

నందరాడలో చోరీ

10 కాసుల బంగారం అపహరణ

రాజానగరం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని నందరాడ గ్రామంలో ఓ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి బంగారు వస్తువులతో పాటు నగదును అపహరించారు. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అడబాల సూర్యప్రకాశరావు ఈ నెల 14న కుటుంబీకులతో కలిసి ఊరెళ్లారు. తిరిగి బుధవారం ఉదయం ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు బద్దలుగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలో భద్రపర్చిన సుమారు 10కాసుల బంగారు ఆభరణాలతో పాటు నగదు అపహరణకు గురైనట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మనోహర్ తెలిపారు.

నేటి నుంచి రీసర్వే గ్రామ సభలు

రంగంపేట, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఈ నెల 18 నుంచి మండలంలో రీసర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ ఉండవిల్లి రంజిత్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభల్లో రైతుల నుంచి రీసర్వే సంబంధించి భూ సమస్యలపై అర్జీలు సేకరించి పరిష్కరిస్తామన్నారు. ఈ సభలు నవంబరు 15వ తేదీ వరకు జరుగుతాయని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

'పల్లె పండుగ'లో ఎమ్మెల్యే బత్తుల



కొత్తతుంగపాడులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బత్తుల

దివాన్‌చెరువు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): గ్రామాలను అభివృద్ధి పథంలో పయనింపజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల సందర్భంగా మండలంలోని రాధేయపాలెం, పాతతుంగపాడు, కొత్తతుంగపాడు, జి.ఎర్రంపాలెం, సంపత్‌నగరం, కొండగుంటూరు గ్రామాల్లో దాదాపు రూ.98 లక్షలతో చేపట్టనున్న సీసీ డ్రైన్లు, అప్రోచ్ రోడ్లు తదితర వివిధ అభివృద్ధి పనులకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణచౌదరి, బీజేపీ ఇన్‌చార్జి నీరుకొండ వీరన్నచౌదరిలతో కలసి ఆయన గురువారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. వైసీపీ హయాంలో తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం కాగితాలకే పరిమితమైందని, ఆ ప్రభుత్వంపై నమ్మకం లేక టెండర్లు ఎవరూ వేయలేదన్నారు. అలాగే జలజీవన్ మిషన్‌కు రూ.215 కోట్లు మంజూరు చేసినట్టు ఆర్డరు కాపీ తెచ్చినా ఎన్నికల కోడ్ వచ్చేవరకూ ఆ పనులనూ ప్రారంభించలేదని ఆరోపించారు. కలవచర్లలో పారిశ్రామిక వాడ అంటూ శంకుస్థాపన చేసిన మరునాడే శిలాఫలకం మాయమైందన్నారు. తొలుత రామాయణాన్ని రచించిన వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బత్తుల తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గంగిశెట్టి చంటిబాబు, బచ్చు ప్రసాద్, బోయిడి శ్రీనివాస్, తోట రామకృష్ణ, కిమిడి శ్రీరామ్, వేగిశెట్టి రాజు, బత్తుల వెంకటలక్ష్మి, ఎంపీ కృష్ణప్రసాద్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

బీపీటీ-2841సాగుతో మంచి దిగుబడి

» ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ నరసింహారావు » జేగురుపాడులో క్షేత్ర పరిశీలన



ఇన్‌టెక్ పాయింట్ పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్ గార్గ్

కడియం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సార్వా వరి సాగులో నూతన రకాలైన బీపీటీ-2841 (బ్లేక్ రైస్) రకం మంచి దిగుబడి నిస్తుందని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ చల్లా వెంకట నరసింహారావు, మానుకొండ శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని జేగురుపాడు వద్ద క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ బీపీటీ-2841 వరి రకం చేను పడకుండా, ఎండాకు తెగులు, సుడిదోమ లేకుండా, కంకి నిండు గింజలతో మంచి దిగుబడి నిస్తుందన్నారు. పంట దిగుబడిలో 37 బస్తాలు (75కేజీలు) వచ్చిందన్నారు. ఈ సార్వా పంటలో పరిశోధనల నిమిత్తం రైతులు పండిస్తున్న బీపీటీ-2841, బీపీటీ-2858, బీపీటీ-3082, ఎంటీయూ-1275 ఎంటీయూ 1310, ఎంటీయూ 1271 రకాల మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా. చల్లా వెంకట నరసింహారావు, డా.మానుకొండ శ్రీనువాస్, కడియం వ్యవసాయాధికారి ద్వారకాదేవి, వీఏఏలు, రైతులు పాతూరి వెంకట్రావుచౌదరి, బొడ్డు సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

» పర్యాటక శాఖామంత్రి దుర్గేష్ » పలుచోట్ల పల్లె పండుగ కార్యక్రమాలు



అట్లపాడులో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

నిడదవోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తోందని పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం నిడదవోలు మండలం అట్లపాడు, ఉండ్రాజవరం మండలంలోని గ్రామాల్లో పలు రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందాలన్న ఆలోచనతోనే కూటమి ప్రభుత్వం పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు చేపట్టిందన్నారు. గడిచిన ఐదేళ్లలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి బాట పట్టిస్తామన్నారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా ఎర్రకాలువ ద్వారా నష్టపోయిన రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలకు కేబినేట్‌లో చర్చించామని, త్వరలోనే రైతాంగానికి నిధులు అందిస్తామని దుర్గేష్ అన్నారు. పల్లె పండుగలో చేపట్టిన పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిడదవోలు, ఉండ్రాజవరం మండలాల ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

మెట్ట రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే మద్దిపాటి



డ్రిప్ ఇరిగేషన్ పరికరాల వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గోపాలపురం, అక్టోబరు 17: ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో బోర్లపై ఆధారపడి సాగు చేసే రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రావు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 5లారీల బిందుసేద్య పరికరాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో మోడుబారిన భూములను సాగులోకి తెచ్చేందుకు ఎన్టీఆర్ రూ.500కే హార్స్ పవర్ విద్యుత్ సౌకర్యం కల్పించారన్నారు. ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతాంగానికి 90శాతం రాయితీతో బిందు సేద్య పరికరాలను అందిస్తున్నట్టు చెప్పారు. ఈ విధానంతో రైతుకు సమయం, సాగునీరు ఆదా అవుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో సాగుకు అవసరమైన యంత్ర పరికరాలను అందించకపోగా, పండించిన పంటలను దోపిడీ చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజులకే రాయితీపై యంత్ర పరికరాలు అందించిందన్నారు. రెండు, మూడు దశల్లో రాయితీలో భాగంగా ప్రతీ రైతుకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తామని ఎమ్మెల్యే మద్దిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రొంగలి సత్యనారాయణ, జ్యేష్ట శ్రీధర్, కొర్లపాటి రాము, కాకర్ల జగదీష్, కూనపం ప్రసాద్‌బాబు, బిక్కవోలు నాగేశ్వరరావు, ఖాసింసాహేబ్ పాల్గొన్నారు.

మాతృరూపిణి మందిరంలో చండీహోమం



రాజమహేంద్రవరం సీతంపేటలోని మాతృరూపిణి మందిరంలో చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సీతంపేట మాతృరూపిణి మందిరంలో గురువారం అజ్జరపు హరిబాబు నేతృత్వంలో చండీహోమం నిర్వహించారు. వేదపండితులు శంకరం,గోరుగొంతు సత్యనారాయణమూర్తి బ్రహ్మత్వం వహించారు. కార్యక్రమంలో చింతపెంట రత్నప్రకాష్, అజ్జరపు ప్రణవ్,సీతారాం, నండూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు పోటీలు



భారతమాత, వీరనారీమణుల వేషధారణలో రంగంపేట హైస్కూల్ విద్యార్థినులు

రంగంపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బేటీ బచావో బేటీ పడావో అనే అంశంపై రంగంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.పార్థసారధి అధ్యక్షతన విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. వేషధారణ పోటీల్లో భారతమాత, వీరనారీమణుల వేషధారణలో ఎస్.మేఘన నక్షత్ర, ఎస్.వీరవేణి, జి.శిరీష, వక్తృత్వంలో డి.ధన్యత, ఎ.వీరరాఘవ, బి.పల్లవి, వ్యాసరచనలో ఏ.వీరరాఘవ, బి.పల్లవి, డి.ధన్యత విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ గుల్జార్‌బేగం, రమణాంజలి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పున్నమి గిరి ప్రదక్షిణ

కోరుకొండ, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కొండ చుట్టూ పౌర్ణమి సందర్భంగా గురువారం సాయంత్రం భక్తులు గిరిప్రదక్షిణ చేశారు. స్వామి వారి పాదాల వద్ద నుంచి ప్రారంభమైన ఈ గిరి ప్రదక్షిణ రంగనాథస్వామి గుడివీధి, ఫిల్మ్‌నగర్, దేవుని కోనేరు మీదుగా తిరిగి నరసన్న కొండ వద్దకు చేరుకుంది. స్వామివారి చిత్రపటాన్ని పట్టుకుని అధిక సంఖ్యలో భక్తులు గోవిందనామాలతో గిరిప్రదక్షిణ చేశారు.

ఐపీఏ వైస్ ప్రెసిడెంట్‌గా సుమలత



కోరుకొండ, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ఎడ్యుకేషన్ విభాగం చైర్‌పర్సన్‌గా, ఐపీఏ వైస్ ప్రెసిడెంట్‌గా వికాస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుమలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ముంబయిలోని ఐపీఏ ఇండియన్ ఫార్మా స్యూటికల్ అసోసియేషన్ కేంద్ర కార్యాలయంలో ఐపీఏ కేంద్ర కార్యనిర్వాహక సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో ఆమె పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఐపీఏ ప్రెసిడెంట్ డాక్టర్ సీవీ నారాయణ, డాక్టర్ ఆర్‌ఎస్ గుప్తా, డాక్టర్ రావ్ వడ్లమూడి, డాక్టర్ ఆర్‌ఎస్ విద్యాధర్ పాల్గొన్నారు. సుమలత పదేళ్లుగా నిడిగట్ల వికాస్ ఫార్మసీ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. వీరిని దేశ వ్యాప్తంగా ఉన్న ఐపీఏ శాఖ కార్యనిర్వాహక సభ్యులు, వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ తన్నీరు చిన సుబ్బారావు, కళాశాల సెక్రటరీ భరత్ వికాస్ అభినందనలు తెలిపారు.

కావాలనే ఇరికించారు

వైసీపీ నాయకుడు శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకుడుగా ఉన్నత నను కావాలనే ఇరికించారని వైసీపీ ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎస్‌వీ.శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. తన కుమారుడు విజయవాడలో ఒకరి వద్ద అప్పుచేసిన మాట వాస్తవమే అన్నారు. ఆ అప్పుకు వకాల్తా పుచ్చుకుని కావ్యశ్రీ ఆమె తండ్రి నాగరాజు వచ్చి తాగిన మత్తులో తన కుటుంబంపై దౌర్జన్యం చేశారన్నారు. నానా దుర్భాషలు ఆడారని చెప్పారు. దీంతో తాను ప్రతిఘటించానన్నారు. ఆమెపై దాడి చేయలేదన్నారు. ఈ సంఘటనపై తాను ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. వైసీపీ నాయకుడు నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ రాజమహేంద్రవంలో కొత్త సంస్కృతికి ఇక్కడ ప్రజాప్రతినిధి శ్రీకారం చుట్టడం దారుణమన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం: వాసు

తుమ్మలోవలో ప్రజాదర్బార్



మహిళ నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్య ఏదైనా పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం తుమ్మలావ సాయిబాబా ఆలయం వద్ద 35, 36,37,38, 39,40 డివిజన్లకు సంబంధించి గురువారం ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు అడిగి నమోదు చేసుకున్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రజలు వినతులు అందించారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల్లో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. మరికొన్నింటిని ఆయా శాఖలకు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. అర్హులందరికి కూటమి ప్రభుత్వం రేషన్ కార్డులను ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రావేణుగోపాలరాయుడు, కాశి నవీన్‌కుమార్, బుడ్డిగ రాధా, యాళ్ల ప్రదీప్, ఉప్పులూరి జానకిరామయ్య కరగాని వేణు, అధికారులు పాల్గొన్నారు.

తాగునీరు సమృద్ధిగా అందించాలి

ప్రధాన మంచినీటి విభాగం తనిఖీలో కమిషనర్ కేతన్ గార్గ్



ఇన్‌టెక్ పాయింట్ పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్ గార్గ్

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ప్రధాన మంచినీటి విభాగం ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీరు సమృద్ధిగా అందించాలని కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. నగరపాలక సంస్థ హెడ్‌వాటర్ వర్క్సును గురువారం ఆయన పరిశీలించారు. కొత్తగా కొనుగోలు చేసిన 150 హెచ్‌పీ వెర్టికల్ టర్బైన్ పంప్‌సెట్‌ను ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన పంప్‌సెట్ ద్వారా అదనపు నీటిని సరఫరా చేయవచ్చన్నారు. ప్రతి ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు, పిట్టరు తన పరిధిలోని చివర పాయింట్ వరకు నీరు అందుతున్నది లేనిది పరిశీలించాలన్నారు. చివరి పాయింట్‌లో కూడా నీటిలో క్లోరిన్ శాతం నిర్దేశించిన విధంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ మదర్సాఅలీ, ఏఈ శ్రీధర్ పాల్గొన్నారు.

పుల్లా కుటుంబానికి పలువురు పరామర్శ

కడియం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఇటీవల సత్యదేవానర్సరీ అధినేత పుల్లా సత్యనారాయణ(చంటియ్య) మృతి చెందారు. గురువారం పుల్లా కుటుంబసభ్యులు ఆంజనేయులు, పెదసత్యనారాయణలను పలువురు పరామర్శించారు. జగ్గంపేట జనసేన నాయకుడు తుమ్మలపల్లి రమేష్, కడియపులంక మాజీ సర్పంచ్ పుల్లా రామారావు, టీడీపీ మండలాధ్యక్షుడు వెలుగుబంటి రఘురామ్(నాని), డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, వైసీపీ నాయకులు చందన నాగేశ్వర్, తిరుమలశెట్టి శ్రీను, ఈలి గోపాలం, పలువురు నర్సరీ రైతులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు.

డిసెంబరు నెలాఖరుకు ఇంటి
నిర్మాణాలు పూర్తిచేయాలి

తాళ్లపూడి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అన్నదేవరపేటలోని లేఅవుట్‌ని గృహనిర్మాణశాఖ అధికారులు శుక్రవారం సందర్శించారు. ఈఈ సిర్రా చంద్రశేఖర్ మాట్లాడుతూ లేఅవుట్‌లో 857 మందికి ఇళ్ల పట్టాలు అందించగా 92 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తి చేశారని, 136 మంది పునాది, 31 మంది గోడ నిర్మాణం, 17 మంది స్లాబ్ లెవెల్ వరకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. నిర్మాణం చేపట్టని లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబరు నెలాఖరుకు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. పూర్తిచేసిన ఇళ్లకు పూర్తిస్థాయిలో బిల్లులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ డి.శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కేంద్ర సాయంపై హర్షం


కొవ్వూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సాయం అందించడం, పోలవరం త్వరగా పూర్తి కావడానికి కృషి చేయడం పట్ల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి పెనుమాక జయరాజు హర్షం వ్యక్తంచేశారు. రానున్న ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రాడ్యుయేట్లు అందరూ నవంబరు 6వ తేదీలోగా ఓటరుగా నమోదుచేయించుకోవాలన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైనా మరలా నమోదు చేసుకోవాలన్నారు. 2025లో జరిగే ఎన్నికలకు 2021 నాటికి డిగ్రీ పాసైన వారు నమోదు చేయించుకోవాలన్నారు.

రామాయణం మహాగ్రంధం : దుర్గేష్

నిడదవోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రామాయణం వంటి మహాగ్రంథాన్ని అందించిన మహర్షి వాల్మీకి అని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని గురువారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఉండ్రాజవరం మండలం కల్ధారి గ్రామంలో వాల్మీకి చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒక సామాన్యుడు తలచుకుంటే ఎంత అద్భుతమైన గ్రంథం రాయగలడో వాల్మీకి రామాయణాన్ని సంస్కృతంలో రచించి నిరూపించాడన్నారు. ప్రజా జీవితం ఏ విధంగా ఉండాలో రామచరిత్ర ద్వారా నిరూపించారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ రవీంద్ర వాల్మీకి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. శ్రీరాముడి జీవిత చరిత్రను రామాయణంగా మహాకావ్యాన్ని రాసి మహానుభావుడయ్యాడని కొనియాడారు. కార్యక్రమంలో డీటీ భారతి, ఏఎస్‌వో జె.వెంకట్, ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం డి.దుర్గారావు ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని నిర్వహించారు. వాల్మీకి సంస్కృత భాషకు ఆది కవి అని అన్నారు.

దేవరపల్లి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకి రచించిన రామాయణం యుగాలు గడిచినా ప్రజల్లో ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు.



రైల్వే టికెట్ రిజర్వేషన్ గడువు 60 రోజులే

రాజమహేంద్రవరం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి) : రైల్వే అడ్వాన్స్ టికెట్ రిజర్వేషన్ల బుకింగ్ గడువును రైల్వే శాఖ భారీగా కుదించింది.ప్రయాణ సమయంతో కలుపుకుని 60 రోజుల్లోపు అడ్వాన్స్ రిజర్వేషన్ల సౌకర్యం ఉంటుంది.ఇది నవం బరు 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది.ఇప్పటి వరకూ బుక్ చేసుకున్న వారితో పాటు ఈనెల 31వతేదీలోపు బుక్ చేసు కున్నవారికి మాత్రం 120 గడువు ఉంటుంది. ఫారన్ టూరిస్టులకు 365 రోజుల పరిమితి కొనసాగుతుంది.

వివాహిత ప్రాణం తీసిన ఇన్‌స్టాగ్రామ్ పరిచయం

రాజానగరం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాగ్రామ్ పరిచయం ఒక వివాహిత ప్రాణం తీసింది.రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాతేరు గ్రామానికి చెందిన వివాహిత ఉల్లి ఉమాదేవి(32)కు ఏడాది కిందట విశాఖపట్నానికి చెందిన వ్యక్తితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆమెకు పాప కూడా ఉంది. ఎమోషనల్‌గా బ్లాక్ మెయిల్ చేస్తూ ఆమె దగ్గర నుంచి బంగారు ఆభరణాలు తీసుకున్నాడు. అయి తే ఆమె ఎంత అడిగినా బంగారు ఆభ రణాలు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ వచ్చాడు. ఆభరణాలు ఇవ్వ కుండా అతను మోసం చేయడం.. అది ఇంట్లో తెలియడంతో ఆమె ఇంట్లో గొడవ జరిగింది.దీంతో వారం కిందట చక్రద్వార బంధంలోని పుట్టింటికి వచ్చేసింది. ఇదిలా ఉండగా బుధవారం తెల్లవారుజా మున ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడింది.మృతదేహాన్ని రాజమ హేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తర లించి పోస్టుమార్టంచేసి బంధువులకు అప్ప గించారు.మృతురాలి తమ్ముడి ఫిర్యాదు మే ర కుఎస్ఐ మనోహర్ కేసు నమోదు చేశారు.

22 కేజీల గంజాయి పట్టివేత

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 17: రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ గూడ్స్ గేట్ సమీపంలో రైలు దిగి నగరంలోకి వస్తున్న ముగ్గురు రౌడీషీటర్లను టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుంచి 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాజమహేంద్రవరం ఇన్నీసు పేట కు చెందిన రౌడీషీటరు యాదవ ప్రసాద్, ఆల్కట్ గార్డెన్స్‌కు చెందిన గణేష్, ఉల్లితోట వీధికి చెందిన గారపాటి దుర్గాప్ర సాద్‌లు బ్యాగులతో రాజమహేంద్రవరం గూడ్స్ గేటు సమీపంలో రైలు దిగి వస్తుం డగా టూటౌన్ సీఐ దుర్గాప్రసాద్ వారిని పట్టుకున్నారు. వారి వద్ద బ్యాగులో ఉన్న 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేశారు.

పులగుర్త వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించాలి

పులగుర్త చేనేత వస్త్రాలకు గణనీయ మైన ప్రాచుర్యం కలగజేసేందుకు తగిన ప్రతిపాదనలు,సూచనలతో రావాలని కలె క్టర్ పి.ప్రశాంతి అన్నారు.కలెక్టరేట్‌లో గురు వారం చేనేత ,ఇతర అనుబంధ శాఖ ల అధికారులతో పులుగుర్త మురమండ సొసై టీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే పులగుర్త చేనేత వస్త్ర సొసైటీకి తనదైన ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

తాడిపర్రులో ఉద్రిక్తత





సర్దార్ పాపయ్య గౌడ్ విగ్రహ ముసుగు తొలగింది.. రెండేళ్ల కిందట ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.. నాడు ఒక సామాజిక వర్గం విగ్రహావిష్కరణకు ప్రయత్నించగా మరో సామాజిక వర్గం అడ్డుకుంది. దీంతో ఇరుసామాజిక వర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.. దీంతో నాడు ఆవిష్కరణ జరగలేదు.. అయితే గురువారం పలువురు మహిళలు ఆ విగ్రహంపై ఉన్న ముసుగు తొలగించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తగా ఆర్‌డీవో రాణిసుస్మిత, పోలీసులు రంగంలోకి దిగి సర్దుబాటు చేశారు. - వివరాలు 8లో

గుండెపోటుతో డీపీవో శ్రీనివాసరావు మృతి

తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావుకు ఇప్పటికే రెండు సార్లు గుండె పోటు వచ్చింది.. మూడు స్టంట్లు పడ్డాయి.. మూడోసారి గుండెపోటు వచ్చినా గుర్తించలేకపోయారు.. గ్యాస్ నొప్పి అనుకున్నారు.. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు.. అక్కడ కార్డియాలజీ డాక్టర్ లేరు.. డ్యూటీ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు.. వారూ గుర్తించలేకపోయారు.. గురువారం తెల్లవారు జామున 3 గంటలైనా నొప్పి తగ్గకపోవడంతో డెల్టా ఆసుపత్రికి రిఫర్ చేశారు.. ఐసీయూలో ఉంచి చికిత్స అందించినా ఫలితంలేకపోయింది.. - వివరాలు 8లో



ఇసుక కష్టమే!



ఇసుక కష్టాలు అన్నీ ఇన్నీ కావు.. ఇసుక లేక జిల్లా వ్యాప్తంగా వేలాది భవనాలు అసంపూర్తిగా నిలిచి పోయాయి..జిల్లా వ్యాప్తంగా బోట్స్‌మన్ సొసైటీలకు అనుమతిచ్చినా.. గురువారం నుంచి ఓపెన్ రీచ్‌లు తెరుచుకున్నా ఇసుక కొరత మా త్రం తీర లేదు.ఆఫ్‌లైన్ విధానంలో ఇసుక బుక్ చేసుకుందామని ర్యాంప్ వద్దకు వెళ్లినా లేదనే సమాధానమే వినిపిస్తోంది. కళ్లెదుట చూస్తే గుట్టలుగా ఇసుక ఉన్నా లేదనే మాటే వినిపించింది. మరో వైపు ఇసుక బుకింగ్‌కు ర్యాంపుల వద్ద ఉన్నా మీరు 5 కి.మీ దూరంలో ఉన్నారు.. బుకింగ్ పాయింట్ వద్దకు వచ్చి బుక్ చేసుకోండి అని మెసేజ్ రావడంతో ఖంగుతిన్నారు.

రీచ్‌లలో గుట్టలు.. ఆన్‌లైన్‌లో నో స్టాక్ బోర్డులు

- ఆరంభంకాని ఓపెన్ రీచ్‌లు
- ఆఫ్‌లైన్.. ఆన్‌లైన్‌లో కష్టాలు
- తీరని ఇసుక కొరత
- భవన యజమానుల గోల
- మరో 10 రోజులు ఇంతే

రాజమహేంద్రవరంసిటీ,అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇసుక కష్టాలు నానాటికి పెరిగిపోతున్నాయి. జిల్లా స్థాయి అధికారుల ప్రకటనలకు రేవుల్లో వాస్తవ పరిస్థితులకు చాలా తేడాలు ఉన్నాయి.గత మూడు నెలలుగా ఇసుక కష్టాలు జిల్లాను వెంటాడుతున్నాయి. లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక గోదావరిలో ఉన్నా ప్రజావసరాలకు సకాలంలో అందడంలేదు.జిల్లావ్యాప్తంగా ఇసుక రేవుల్లో ఈ నెల 16 నుంచి ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ బుకింగ్‌లు ప్రారంభిస్తున్నామని కలెక్టర్ ప్రశాంతి ప్రకటించారు.విధివిధానాలు ప్రకటించారు. కట్ చేస్తే గోదావరి ఇసుక రేవుల్లో పరిస్థితి అధికారుల ప్రకటనలకు భిన్నంగా ఉంది. ఆఫ్‌లైన్ బుకింగ్‌లు కావడంలేదు. చాలా మంది భవన యజమానులు గురువారం రాజమహేంద్రవరంలోని గాయత్రి ర్యాంపునకు వచ్చి ఇసుక అం దక నిరాశగా వెనుతిరిగారు.

రేవుల్లో ఫుల్.. ఆన్‌లైన్‌లో నిల్..

జిల్లాలో రాజమహేంద్రవరం, రూరల్, సీతానగరం కొవ్వూరు, నిడదవోలు, పెరవలి నుంచి ఇసుక సరఫరా చేస్తారు. అయితే జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఇసుక కొరత ఉంది. దీంతో భవన నిర్మాణదారులు చాలాకాలంగా అయోమయ పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఇసుక కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తే ఇసుక రీచ్‌లు పేర్లు చూపిస్తూ పక్కనే ఇసుక లేదు ఇసుక అందుబాటులో ఉంది అనే రెండు సంకేతాలు చూపించడం గమనార్హం. రాజమహేంద్రవరానికి గోదావరి అవతల రేవులలో ఔరంగాబాద్‌లో ఇసుకలేదు, దొడ్డిగుంట ఇసుకలేదు, ఔరంగాబాద్ 2 ఇసుక లేదు, ఎరినమ్మరేవు ఇసుకలేదు. కొవ్వూరు రేవు ఇసుకలేదు, పెం డ్యాలరేవు ఇసుకలేదు, రాజమహేంద్రవరం కోటిలింగాలరేవు ఇసుకలేదు అని చూపించింది.తీరా ఆయా రేవుల్లో ఇసుక గుట్టలు ఉండడం గమనార్హం. రాజమహేంద్రవరం గాయత్రి రీచ్‌లలో ఇసుక ఉంది కాని లేదని చూపించింది. గోదావరి అవతల ఇసుక మధ్యమధ్యలో ఉన్నట్టు చూపిస్తుంది. గోదావరి అవతల నుంచి ఇసుక తెచ్చుకోవాలంటే ట్రాన్స్‌పోర్టు పెరుగుతుంది. టోల్‌గేట్ చార్జిపడుతుంది.ఈ రెండు అదనపు చార్జీలు లేకుండా రాజమహేంద్రవరంలోనే బుక్ చేసుకుందామంటే గాయత్రి, కోటిలింగాల ఘాట్లు అసలు ఆన్‌లైన్‌లో కనిపించడంలేదు. దీని వెనుక మతలబు ఏమిటో అధికారులకే తెలియాలి.దీంతో భవన యజమానులు నలిగిపోతున్నారు.ఈ నెల 16 నుంచి ఇసుక అందుబాటులోకి వస్తుందని ఆశపడిన ప్రజలకు నిరాశేఎదురైంది. భవన నిర్మాణాలు ఆగిపోయి యజమానులు బాధపడుతుంటే పనుల్లేక కుటుంబాలు గడవడం కష్టం గా మారిందిని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

ఇసుక గుట్టలున్నా.. నో స్టాక్ బోర్డులా!



ఇసుక ఆన్‌లైన్ బుకింగ్‌కు ప్రయత్నిస్తే నోస్టాక్ అని వస్తుంది.రేవులో ఇసుక గుట్టలున్నా నో స్టాక్ అని వస్తుంది. ఇసుక లేక సుమారు 40 రోజులుగా మా పనులు ఆగిపోయాయి. ఆన్‌లైన్ లో ఇసుక దొరకడంలేదు.అదే బ్లాక్‌లో కావాలంటే ఇసుక లభ్యమౌతుంది.ఇసుక సామాన్యులకు అందుబాటులో లేదు. అధికారులు చెప్పేదొకటి..ర్యాంపుల్లో జరిగేదొకటి..

శ్రీనివాసరావు ,రాజమహేంద్రవరం

ఇంత దారుణం ఎన్నడూ చూడలేదు?



నెల రోజుల నుంచి ఇసుక కోసం ఎదురుచూస్తున్నా. ఆన్‌లైన్ బుకింగ్‌నకు ప్రయత్నిస్తే కొంతకాలం ఓపెన్ కాలేదు. ఇటీవల ఓపెన్ అయినా నో స్టాక్ వచ్చింది. ఆఫ్‌లైన్ అన్నారు కదా అని రేవులోనే బుక్ చేసుకుందామని వస్తే ఇక్కడ బుకింగ్ లేదు. ఇలా ఎన్నిరోజులు బాధలు పడాలి. ఇది చాలా దారుణం.. ప్రభుత్వం తక్షణమే సమస్యను సరిచేసి ఇసుక అందించాలి. - జి.శ్రీను, రంగంపేట

రీచ్‌లు 'ఓపెన్' కాలేదు!

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఓపెన్ ఇసుక రీచ్‌లు ఆరంభం కాలేదు. ర్యాంపులో నీళ్ల ఉండడం, బాటలు తడిసి ఉండడంతో ఓపెన్ ర్యాంపులు మూతపడే ఉన్నాయి. జిల్లాలో 17 ఓపెన్ రీచ్‌లకు టెండర్లు పిలిచి 14 ఓపెన్ రీచ్‌లకు అనుమతిచ్చిన సంగతి తెలిసిందే. జిల్లాలో కడియం మండలంలోని వేమగిరి- కడియపులంక ర్యాంపులో 457 హెక్టార్లలో 68,550 టన్నుల ఇసుక తీతకు అనుమతిచ్చారు. సీతానగరం మండలం వంగలపూడి-1లో 4.81 హెక్టార్లలో 72,450 టన్నులు, వంగలపూడి-2లో 4.59 హెక్టార్లలో 64,850 టన్నులు,ములక్లంక, కాటవరం ర్యాంపుల్లో 4.52 హెక్టార్లలో 67.810 టన్నులకు తీతకు అనుమతిచ్చారు. పెరవలి మండలం తీపర్రు -2లో 4.98 హెక్టారలో 74.700 టన్నులు, తీపర్రు-3లో 4.53 హెక్టార్లలో 67,424 టన్నులు, నిడదవోలు మండలం పెండ్యాల- 2లో 4.30 హెక్టార్లలో 73,500 టన్నులు, పందలపర్రు ర్యాంపులో 4.33 హెక్టార్లలో 73,350 టన్నుల , జీడిగుంట ర్యాంపులో 4.38 హెక్టార్లలో 74,700 టన్నులకు అనుమతిచ్చారు. కొవ్వూరు పరిధి చిడిపి ర్యాంపులో 4.93 హెక్టార్లలో 73,500,కుమారదేవం ర్యాంపులో 4.80 హెక్టార్లలో 72 వేల టన్నులు , కుమారదేవం -2లో 4.52 హెక్టార్లలో 69,700 టన్నులు,. కుమారదేవం -3లో 4.20 హెక్టార్లలో 63 వేల టన్నులు ,తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ర్యాంపులో 3 హెక్టార్లలో 45 వేల టన్నుల ఇసుక తీతకు అనుమతిచ్చారు. ఆరు నెలల్లో ఇసుక తీతను పూర్తి చేయవలసి ఉంది. బుధవారం నుంచే ఆరంభించినా అధికారులు ప్రకటించినా ఒక్క ర్యాంపు మొదలు కాలేదు. పైగా కాకరపర్రు, ముక్కామల, మల్లేశ్వరం ర్యాంపుల టెండర్లను పెండింగ్‌లో పెట్టిన సంగతి తెలిసిందే. మరో పదిరోజుల తర్వాతే ఓపెన్ రీచ్‌ల ఇసుక అందుబాటులోకి వస్తుంది.

గొంతు.. తడి పేదెలా!



18 రోజులుగా అందని సత్యసాయి తాగునీరు

- 22 గ్రామాలకు కటకట
- ప్రజల దాహం కేకలు
- భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్
- తాగాలంటే భయంభయం
- సత్యసాయి నీటిపైనే ఆధారం
- పట్టని అధికార గణం
- నీటికి వేచిచూస్తున్న జనం

కోరుకొండ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : లక్ష్యం ఘనం.. ఆచరణ శూన్యం.. ప్రజల కష్టాలు చూసినా కరగని నాయకగణం.. సుమారు లక్ష మంది ప్రజల దాహార్తితో అలమటిస్తున్నా అటు వైపు ఏ ఒక్కరూ కన్నెత్తి కూడా చూడడంలేదు. సమస్య ఈనాటిది కాదు గత 18 రోజులుగా ఉన్నా పట్టిం చుకున్నవారే లేరు. పోనీ మండలంలో వచ్చే బోరు నీరు తాగుదామంటే ఫ్లోరైడ్ ప్రమాదం.. దీంతో కోరుకొండ మండలంలో 22 గ్రామాల ప్రజానీకం దాహం కేకలు వేస్తున్నారు..

16 ఏళ్ల కిందట పథకం ఏర్పాటు

కోరుకొండ మండలం 22 గ్రామాల్లో ఉన్న భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండడం వల్ల ఈ మంచినీటి వాడొద్దని భూగర్భ శాస్త్రవేత్తలు 20 ఏళ్ల కిందట సూచించారు. ఈ సమస్య పుట్టపర్తి భగవాన్ సత్యసాయిబాబాకు తెలియడంతో ఆయన స్పందించారు. గ్రామాలకు గోదావరి జలాలను అందించే బృహత్తర కార్యక్రమం చేపట్టారు. దానిలో భాగంగా అఖండ గోదావరి నది పురుషోత్తపట్నం వద్ద పంప్‌హౌస్ ఏర్పాటు చేసి గోదావరి జలాలను శుద్ధి చేసి పైపులైన్ ద్వారా కోరుకొండ, గోకవరం, ఏజెన్సీ ప్రాంతంలోని పలు గ్రామాలకు మంచినీరందించే ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రత్యేకంగా గోదావరి మంచినీరందించడానికి జీఎల్ఆర్ ట్యాంకులు నిర్మించారు. ఎల్అండ్‌టి సంస్థ పనులు చేపట్టింది. అప్పట్లో భగవాన్ శ్రీ సత్యసాయి ట్రస్టు సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసింది. అప్పటి నుంచి కోరుకొండ మండల ప్రజానీకానికి గోదావరి జలాలు మంచినీరుగా అందిస్తున్నారు.

నిర్వహణ గాలికి..

పథకం పూర్తయిన తరువాత మంచినీటి సరఫరాను ఆర్‌డబ్ల్యూఎస్‌కు అనుసంధానం చేసింది. అప్పటి నుంచి ఈ సంస్థలో పనిచేసే సిబ్బందికి ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా జీతాలు చెల్లించాల్సి వచ్చింది. అప్పటి నుంచే ప్రజలకు మంచినీటి కష్టాలు ఆరంభమయ్యాయి. సకాలంలో సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడం వల్ల అనేక సార్లు సిబ్బంది సమ్మెలు చేయడం పరిపాటిగా మారింది. తాజాగా దసరాకు ముందు తమకు ప్రభుత్వం బకాయి పడ్డ 16 నెలల వేతనాలు చెల్లించాలంటూ సిబ్బంది సమ్మెకు దిగారు. అయితే 18 రోజులు గడుస్తున్నప్పటికీ మంచినీరందక ప్రజలు అలమటిస్తున్నారు.అటు ఫ్లోరైడ్ నీరు తాగలేక..ఇటు గోదావరి నీళ్ల రాక కోరుకొండ మండలంలో సుమారు లక్ష మంది ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొంత మంది సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజమహేంద్ర వరం వచ్చి మంచినీటిని తీసుకెళుతున్నారు. మరికొంత మంది దగ్గరలో ఉన్న ఇతర మండలాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి 18 రోజులుగా ఆగిన గోదావరి జలాలందించాలని ప్రజలు కోరుతున్నారు.



పాదయాత్రలో భాగంగా లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వాటర్ స్కీమ్ ఉద్యోగులు (ఫైల్)

8 నెలలుగా సిబ్బందికి జీతాల్లేవ్

గోపాలపురం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు మారినా సత్యసాయి మంచినీటి సరఫరా కార్మికుల జీవితాల్లో మార్పు రాలేదనే చెప్పాలి.గత 8 నెలలుగా వేతన బకాయిలు చెల్లించకపోవడంతో సత్యసాయి మంచినీటి సర ఫరా కార్మికులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో సత్యసాయి మంచినీటి సరఫరా పథకంలో సుమారు 110 మంది కార్మికులు పనిచేస్తున్నారు. గత 8 నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నీటి సరఫరా కొన సాగుతున్నప్పటికి జీతాలందక అప్పులతో నెట్టుకొస్తున్నారు.గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డామని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరలా అదే సమస్య పునరావృతం కావడంతో తమ వెతలు ప్రభుత్వాలకి పట్టవా అంటూ కార్మికులు తలలు పట్టుకుంటున్నారు. పాలకులు, అధికారులు స్పందించి సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి నెలా జీతాలు చెల్లించేలా చూడాలంటున్నారు.

యూటీఎఫ్ నిరసన

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజమహేంద్రవరంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ధర్నా చేశారు. పదోన్నతులు ఇవ్వాలని, బదిలీలను వెంటనే చేపట్టాలని, జీపీఎఫ్ ఖాతాలు తెరవాలని , నాన్ టీచింగ్ స్టాఫ్‌ను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిల్లా శేఖర్ డిమాండ్ చేశారు. ఈ నెల 24న విద్యాశాఖ డైరెక్టరేట్ వద్ద ధర్నా చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే షరీఫ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూషణ్, జనరల్ సెక్రటరీ జేవీవీ. సుబ్బారావు, యూటీఎఫ్ టౌన్ అధ్యక్షుడు జి. అప్పారావు, నరేష్, జేడీ సుహాసిని, తేజ, విజయ్‌కుమార్, ప్రసన్నేశ్వరి పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులు..

ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల క్రమబద్ధీకరణ ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయిందని దానిని తిరిగి అమలు చేయాలని కోరుతూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు యు.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 24 ఏళ్ళ నుంచి ఒప్పంద అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి కోసం తెచ్చిన యాక్టు 30, జీవో నెం 114ను తక్షణమే అమలు చేయాలన్నారు.ఈ మేరకు 14 నుంచి 19వ తేదీ వరకు పసుపు రిబ్బన్లతో విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు.





చిన వెంకన్న కల్యాణోత్సవం... పట్టువస్త్రాలతో ఆలయ చైర్మన్ సుధాకర్, ఎమ్మెల్యే మద్దిపాటి

ఘనంగా చినవెంకన్న కల్యాణం

ద్వారకాతిరుమల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి):సర్వజగద్రక్షకుడైన శ్రీవారు సర్వాభరణ భూషితుడై పెండ్లి అలంకారాల్లో ఉండి, నుదుటున కల్యాణ తిలకం..బుగ్గన చుక్కలతో సిగ్గు లొలుకుతున్న అలివేలుమంగ, ఆండాళ్ దేవేరులను పరిణయమాడారు. ఈ కల్యాణ ఘడియలో స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షించి భక్తులు తరించారు. ఈ అద్భుత దృశ్యం ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి ఆవిష్కృతమైంది.తొలుత రాత్రి తొళక్క వాహనంపై శ్రీవారు, అమ్మవార్ల కల్యాణమూర్తులను ఉంచి అలంకరించి ఆలయ అనివేటి మండపంలో ఏర్పాటు చేసిన వేదిక దగ్గరకు తీసుకొచ్చి అక్కడ బంగారు సింహాసనంపై కల్యాణమూర్తులను ఉంచి కల్యాణతంతు ప్రారంభించారు.పాంచాహ్నిక దీక్షతో వైఖానస ఆగమాన్ని అనుసరించి జరిగిన కల్యాణ తంతులో అర్చకులు ముందుగా శాంతి హోమాన్ని జరిపి సర్వదేవతారాధన, సంకల్పం, కంకణ పూజలు నిర్వహించారు. దేవస్థానం తరఫున ఆలయ చైర్మన్ రాజా ఎస్‌వీ సుధాకర రావు, ప్రభుత్వం తరఫున గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు అందించారు. సుముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ధరింపచేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు వైభవోపేతంగా జరిపించారు.ఆలయ ఈవో ఎస్‌వీఎస్ఎన్ మూర్తి కల్యాణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బ్రాండ్లు.. బాదుడే!



కొత్త చుక్క అధరహో

- కొత్త సీసా.. పాత ధర
- ఇప్పటికీ గత ప్రభుత్వంలో ధరలే
- మందుబాబుల బెంబేలు
- జిల్లా వ్యాప్తంగా 125 షాపులు
- తొలిరోజు 74 ఆరంభం
- ధరలు తగ్గించాలని డిమాండ్
- నాణ్యమైన బ్రాండ్లతో సంతృప్తి

కొవ్వూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : కొత్త మద్యం పాలసీలోను మందుబాబులకు ఊరట లభించలేదు. కూటమి ప్రభుత్వం మద్యం అమ్మకాల్లో పాత విధానాన్ని రద్దు చేసి ప్రైవేటు మద్యం పాలసీని తెరపైకి తెచ్చింది. జిల్లా వ్యాప్తంగా 125 షాపులకు 4384 దరఖాస్తులు అందాయి. ఈ నెల 14వ తేదీన రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించారు. ఇంత వరకూ అంతా బాగానే జరిగింది. లైసెన్స్ పొందిన వ్యాపారులు షాపులు ఏర్పాటులో నిమగ్నమయ్యారు. నూతన మద్యం పాలసీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తేవడంతో పాటు, ధరలను తగ్గిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. మందుబాబులు ధరలు తగ్గుతాయని ఆశపడ్డారు. అయితే ప్రైవేటు మద్యం దుకాణాల్లో యధావిధిగా అధిక ధరలకే మద్యాన్ని విక్రయిస్తున్నారు. కొత్త దుకాణాల వద్దకు వెళ్లిన మందుబాబులు ధర తగ్గకపోవడంతో షాపుల నిర్వాహకులతో వాగ్వాదానికి దిగుతున్నారు. పేరుకే కొత్త దుకాణాలని ధరలు ఏమాత్రం తగ్గలేదని మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు. ధరలు తగ్గకపోయినా నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులోకి తేవడంతో కొంతలో కొంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లైసెన్సు దక్కించుకున్న వారి దుకాణాలు ఏర్పాటుకు షాపులు దొరక్కపోవడంతో పూర్తిస్థాయిలో షాపులు తెరచుకోలేదు. జిల్లాలో తొలిరోజు 74 షాపులు మాత్రమే తెరుచుకున్నాయి. కొవ్వూరు సర్కిల్ పరిధిలో 16 షాపులకు గురువారం నాటికి 11 షాపులు ప్రారంభం అయ్యాయి. ఇంకనూ కొవ్వూరు మండలం కుమారదేవంలో 1, చాగల్లు మండలంలో 2, తాళ్లపూడి మండలంలో 2 షాపులు ప్రారంభించాల్సి ఉంది. కొత్త ధరలకు సంభందించి జీవో జారీ అయినప్పటికి అమలుకు సంబంధించి ఎక్సయిజ్ కమిషనర్ కార్యాలయం నుంచి డిపోలకు ఆదేశాలు అందవలసి ఉందని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా కొన్ని బ్రాండ్లకు సంబంధించి ధరలు తగ్గాయని, చీప్ రకం మద్యం బ్రాండ్లు రావలసి ఉన్నాయని అధికారులు అంటున్నారు.



దుర్గాదేవి ఊరేగింపు

దేవరపల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): శరన్నవ రాత్రుల ముగింపు సందర్భంగా గురువారం దేవరపల్లిలో పల్లపువీధి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మను ప్రత్యేక వాహనంపై ఊరేగించారు.

ఉపాధి హామీలో సామాజిక తనిఖీలు

గోపాలపురం, అక్టోబరు 17: ఉపాధిహామీ పథకంలో భాగంగా 2023-24 సంవత్సరానికి సంబంధించిన సామాజిక తనిఖీలు ఆరంభమైనట్టు ఏపీవో రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి నవంబరు 21వ తేదీ వరకు మండలంలోని 18 పంచాయతీల్లో ఈ సామాజిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

తప్పని ఇసుక కష్టాలు

అమలులో సాధ్యం కాని కూటమి ఉచిత పాలసీ

- ప్రజలకు పూర్తిగా అందని ఇసుక
- నిలిచిపోయిన నిర్మాణాలు
- బిల్లుల మంజూరు పెండింగ్
- పడవ యజమానులపై భారం
- నావలను ఒడ్డుకు చేర్చిన 'బోట్స్‌మన్'





కొవ్వూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలోను ఇసుక కష్టాలు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత పాలసీని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పి ఎన్నికల్లో ప్రకటించారు. అయితే అమలులో సాధ్యం కావడం లేదు. కొవ్వూరు పట్టణ, మండలంలో సెప్టెంబరు 24వ తేదీ నుంచి 6 బోట్స్‌మేన్ సొసైటీల ద్వారా నడిచే ర్యాంపులకు అనుమతులిచ్చారు. అలాగే కొవ్వూరు మండలం చిడిపిలో 1, కుమారదేవంలో 3, తాళ్లపూడి మండలం వేగేశ్వరపురంలో 1 ఓపెన్ ర్యాంపులకు అనుమతులిచ్చారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో ఓపెన్ ర్యాంపులు తెరుచుకోవడానికి మరికొంత సమయం పడుతుంది. బోట్స్‌మేన్ సొసైటీల ఆధ్వర్యంలో 6 ర్యాంపుల్లో ఇసుక త్రవ్వకాలు చేపట్టినప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో ఇసుక అందడం లేదు.

పెండింగ్ బిల్లులు

పడవ యజమానులకు బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో పెట్టుబడి భారంతో పడవలను ఒడ్డుకు చేర్చేశారు. ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం నుంచి సకాలంలో బి ల్లులు చెల్లించక పోవడంతో బోట్స్‌మేన్ సొసైటీలు, పడవ కార్మికులు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే సరికి కొవ్వూరు పట్టణ, మండలంలో ఇసుక ర్యాంపుల్లో నిల్వ ఉన్న ఇసుకను మైనింగ్ అధికారుల పర్యవేక్షణలో టన్ను రూ.425 చొప్పన సుమారు 25 వేల టన్నులకు పైగా విక్రయించారు. ఇసుక విక్రయించి 3 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు బోట్స్‌మేన్ సొసైటీలకు ఒక్క రూపాయి కూడా జమ చేయలేదు. ఎవ్వరిని అడిగినా సమాధానం కూడా చెప్పలేదని బోట్స్‌మేన్ సొసైటీ నాయకులు వాపోతున్నారు. అనుమతులు పొందిన 6ర్యాంపుల్లో పడవలపై కార్మికులు నదిలోకి వెళ్లి ఇసుక తవ్వకాలు జరిపి ఒడ్డుకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. ఇప్పటివరకు 3 వారాలుగా 40 వేల టన్నులకు పైగా ఇసుక నం ఆన్ లైన్ విధానంలో తరలించారు. వాడపల్లి ర్యాంపు నుంచి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సుమారు 5వేల టన్నుల ఇసుక తరలించారు. ఇసుక తవ్వకాలకు సంబంధించి బోట్స్‌మేన్ సొసైటీ నాయకులు కార్మికులకు ఏరోజుకారోజు సాయంత్రం వేతనాలు చెల్లించవలసి ఉంది. ఈ నేపథ్యంలో ఒక్కొక్క పడవ యజమానికి వారానికి సుమారు లక్ష నుంచి లక్షాయాభై వేలు పెట్టుబడి పెడుతున్నారు. మూడు వారాలుగా ఇసుక తవ్వకాలకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.3నుంచి రూ.5లక్షలు బిల్లులు రావలసి ఉన్నాయి. ఆన్‌లైన్ విధానంలో విక్రయించిన ఇసుకకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో డిమాండ్‌కు సరిపడా ర్యాంపుల్లో పూర్తిస్థాయిలో ఇసుక తవ్వకాలు చేపట్టడం లేదు.

బిల్లులపై స్పష్టత లేదు..

ఈ నెల 16న కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో బోట్స్‌మేన్ సొసైటీ నాయకులతో ఆర్డీవో రాణి సుస్మిత సమావేశం ఏర్పాటుచేసే వరకు బోట్స్‌మేన్ సొసైటీలకు బిల్లులు ఎవ్వరు చెల్లిస్తారు. బిల్లులు ఎవ్వరికి పెట్టాలి అనే దానిపై స్పష్టత కూడా ఇవ్వలేదని బోట్స్‌మేన్ సొసైటీ నాయకులు వాపోతున్నారు. పెట్టుబడి పెట్టలేక సుమారు 150 పడవలు ఉన్న ర్యాంపుల్లో కనీసం 50 కూడా ఇసుక తవ్వకాలు చేపట్టడం లేదు. దీంతో ఉచిత ఇసుక మాటెలా ఉన్నా ప్రజల అవసరాలకు పూర్తిస్థాయిలో ఇసుక అందడం లేదు. ఇకనైనా అధికార యంత్రాంగం స్పందించి బోట్స్‌మేన్ సొసైటీలకు పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించి ప్రజలకు పూర్తిగా ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక తవ్వకాలు చేపట్టి ర్యాంపుల్లో నిల్వ ఉంచిన ఇసుకకు సంబంధించి అప్పటి బోట్స్‌మేన్ సొసైటీలకు చెల్లించవలసిన సొమ్మును వెంటనే చెల్లించాలని కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొవ్వూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : కొవ్వూరులోని 33/11 కేవీ విదుత్ సబ్‌స్టేషన్ వార్షిక మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రైల్వే ఫీడర్‌పై విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు ట్రాన్స్‌కో ఈఈ ఎన్.నారాయణ అప్పారావు గురువారం తెలిపారు. పట్టణంలోని బాపూజీనగర్, లాయర్స్‌కాలనీ, చిన్న వెంకటేశ్వరస్వామి గుడి, రోడ్‌లలో విద్యుత్ సరఫరాలో నిలిపివేయనున్నట్టు చెప్పారు.

చాగల్లు: మండలంలోని చిక్కాలపాలెంలో చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు నిలిపివేయనున్నట్టు విద్యుత్‌శాఖ ఈఈ చెప్పారు.

దేవరపల్లి: దేవరపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో దేవరపల్లి, అచ్చయ్యపాలెం, గొల్లగూడెం, బంధపురం గ్రామాలకు ఉదయం 8గంటల నుంచి 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు.

నిడదవోలు: నిడదవోలులో 12 కేవీ మరమ్మతుల నిమిత్తం మెయిన్‌రోడ్డు గణేష్‌చౌక్, గణపతి సెంటర్, యర్నగూడెం రోడ్డు, గాంధీనగర్, వైయస్సార్ కాలనీ, గాంధీనగర్, రాయిపేట, ఇందిరానగర్ ప్రాంతాల్లో ఏరియాలలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఈఈ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు.

నల్లజర్ల: నల్లజర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఈఈ తెలిపారు. వ్యవసాయ విద్యుత్ ఉదయం 5గంటల నుంచి 10గంటల వరకు, మధ్యాహ్నం నుంచి సాయంత్రం 6గంటల వరకు అందించనున్నట్టు చెప్పారు.

డిసెంబరు నెలాఖరుకు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి



అన్నదేవరపేటలో లేవుట్‌ను సందర్శిస్తున్న గృహనిర్మాణశాఖ అధికారులు

తాళ్లపూడి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అన్నదేవరపేటలోని లేఅవుట్‌ని గృహనిర్మాణ శాఖ అధికారులు శుక్రవారం సందర్శించారు. ఈఈ సిర్రా చంద్రశేఖర్ మాట్లాడుతూ లేఅవుట్‌లో 857 మందికి ఇళ్ల పట్టాలు అందించగా 92 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తి చేశారని, 136 మంది పునాది, 31 మంది గోడ నిర్మాణం, 17 మంది స్లాబ్ లెవెల్ వరకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. నిర్మాణం చేపట్టని లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబరు నెలాఖరుకు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. పూర్తిచేసిన ఇళ్లకు పూర్తిస్థాయిలో బిల్లులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ డి.శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శులు, వర్కు ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కేంద్ర సాయంపై హర్షం

కొవ్వూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సాయం అందించడం, పోలవరం త్వరగా పూర్తి కావడానికి కృషి చేయడం పట్ల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి పెనుమాక జయరాజు హర్షం వ్యక్తంచేశారు. రానున్న ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రాడ్యుయేట్లు అందరూ నవంబరు 6వ తేదీ లోగా ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైనా మరలా తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. 2025 మార్చి నెలలో జరిగే ఎన్నికలకు సంబంధించి 2021 నాటికి డిగ్రీ పాసైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత, ఓటు నమోదు చేయించుకోవాలన్నారు.

సమిశ్రగూడెం ఎస్ఐగా వీరబాబు బాధ్యతల స్వీకరణ



నిడదవోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నిడదవోలు మండలం సమిశ్రగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా కె.వీరబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన రమేష్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు, అధికార్లు, ప్రజల సహకారంతో కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా సమిశ్రగూడెం ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు.



కుంతీదేవి ఊరేగింపు

దేవరపల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): యర్నగూడెంలో కుంతీదేవిని ప్రత్యేక వాహనంపై గ్రామంలో ఊరేగించారు. ముందుగా ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా కుంతీదేవి ఉత్సవాలు 10 రోజుల పాటు జరిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సువర్ణరాజు, దుగ్గిరాల రత్నాజీచౌదరి, కాట్నం గణేష్, కరుణాకర్, సురేంద్ర, రమణ, బళ్లా రాము పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

- పర్యాటక శాఖామంత్రి దుర్గేష్
- పలుచోట్ల పల్లె పండుగ కార్యక్రమాలు



అట్లపాడులో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

నిడదవోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తోందని పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం నిడదవోలు మండలం అట్లపాడు, ఉండ్రాజవరం మండలంలోని గ్రామాల్లో పలు రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందాలన్న ఆలోచనతోనే కూటమి ప్రభుత్వం పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు చేపట్టిందన్నారు. గడిచిన ఐదేళ్లలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి బాట పట్టిస్తామన్నారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా ఎర్రకాలువ ద్వారా నష్టపోయిన రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలకు కేబినెట్‌లో చర్చించామని, త్వరలోనే రైతాంగానికి నిధులు అందిస్తామని దుర్గేష్ అన్నారు. పల్లె పండుగలో చేపట్టిన పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిడదవోలు, ఉండ్రాజవరం మండలాల ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

వైద్యరంగంలో ఫిజియోథెరపీ కీలకం

మెడికల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ డాక్టర్ రఘునందన్.. జీఎస్ఎల్‌లో గ్రాడ్యుయేషన్ డే



ఎస్పీ కిషోర్‌ను సత్కరిస్తున్న జీఎస్ఎల్ యాజమాన్యం

రాజానగరం, అక్టోబరు 17: వైద్య రంగంలో ఫిజియోథెరపీ కీలకపాత్ర పోషిస్తుందని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్(అకాడమిక్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డాక్టర్ జి.రఘునందన్ అన్నారు. జీఎస్ఎల్ ఫిజియోథెరపీ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో రాజానగరంలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కాన్వొకేషన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి, వైద్య విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. యువ వైద్యులు వైద్య వృత్తిలో రోగులకు మెరుగైన సేవలందిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మరో ముఖ్యఅతిథి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ.. ఉపశమనంతో పాటు రోగులకు మనోధైర్యాన్ని ఇస్తుందన్నారు. తమ వద్దకు వచ్చే రోగులకు సేవాదృక్పథంతో సేవలందించాలని సూచించారు. మరో ముఖ్యఅతిథి, సినీ నటుడు, ఎర్గోనామిక్, కార్పొరేట్/వెల్‌నెస్ ట్రైనర్, యోగా అండ్ స్ట్రెస్ థెరపిస్ట్ డాక్టర్ భద్రం మాట్లాడుతూ రోగులకు సేవలందించడంలో ఏవిధమైన పక్షపాతం లేకుండా దయాగుణంతో మెలగాలని యువ వైద్యులకు సూచించారు. అనంతరం ఫిజియోథెరపీ వైద్య విద్యనభ్యసించిన యువ వైద్యులకు పట్టాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా తొలుత ముఖ్యఅతిథులను జీఎస్ఎల్ యాజమాన్యం ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేసింది. కార్యక్రమంలో జీఎస్ఎల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చీఫ్ పాట్రాన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, ఛైర్‌పర్సన్ డాక్టర్ గన్ని కాసింబి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గన్ని సందీప్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గన్ని సాధిక, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ గురునాథ్, సూపరింటెండెంట్ టీవీఎస్‌పీ మూర్తి, స్వతంత్ర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.వేణుగోపాల్, జీఎస్ఎల్ ట్రస్టు డైరెక్టర్ డాక్టర్ తరుణ్, వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామాయణం మహాగ్రంథం : దుర్గేష్

- వాల్మీకి మహర్షి జయంతి
- నివాళులర్పించిన మంత్రి, అధికారులు



తాళ్లపూడిలో వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులు

నిడదవోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రామాయణం వంటి మహాగ్రంథాన్ని అందించిన మహర్షి వాల్మీకి అని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని గురువారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఉండ్రాజవరం మండలం కల్థారి గ్రామంలో వాల్మీకి చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒక సామాన్యుడు తలచుకుంటే ఎంత అద్భుతమైన గ్రంథం రాయగలడో వాల్మీకి రామాయణాన్ని సంస్కృతంలో రచించి నిరూపించాడన్నారు. ప్రజా జీవితం ఏ విధంగా ఉండాలో రామచరిత్ర ద్వారా నిరూపించారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ రవీంద్ర వాల్మీకి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. శ్రీరాముడి జీవిత చరిత్రను రామాయణంగా మహాకావ్యాన్ని రాసి మహనుభావుడయ్యాడని కొనియాడారు. కార్యక్రమంలో డీటీ భారతి, ఏఎస్‌వో జె.వెంకట్, ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం డి.దుర్గారావు ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని నిర్వహించారు. వాల్మీకి సంస్కృత భాషకు ఆదికవి అని అన్నారు.

దేవరపల్లి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకి రచించిన రామాయణం యుగాలు గడిచినా ప్రజల్లో ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు. రామాయణంలో మానవుడు ఏ విధంగా జీవించాలో వాల్మీకి రాశారన్నారు. కార్యక్రమంలో డీటీ సుభాష్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



దేవరపల్లిలో వాల్మీకికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నేటి నుంచి రీ సర్వేపై గ్రామసభలు

- నవంబరు 15 వరకు నిర్వహణ
- కొవ్వూరు తహశీల్దార్ దుర్గాప్రసాద్

కొవ్వూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 18వ తేదీ నుంచి నవంబరు 15వ తేదీ వరకు రీ సర్వేపై గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు కొవ్వూరు తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. కొవ్వూరు మండలంలో నందమూరు, దొమ్మేరు, కొవ్వూరు పట్టణం మినహా అన్ని గ్రామాల్లో రీసర్వే పూర్తయ్యిందని, రీ సర్వే అభ్యంతరాలపై మండలంలో శుక్రవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ఏమైనా అభ్యంతరాలుంటే సభల్లో రాత పూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. గ్రామ సభలు షెడ్యూల్ ప్రకారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మండల సర్వేయర్లు, డిప్యూటీ తహశీల్దార్లు, వీఆర్వోలు హాజరవుతారన్నారు. 18న చిడిపి, 19న ఆరికిరేవుల, 21న పెనకనమెట్ట, 23న తోగుమ్మి, 24న చిగురులంక, 25,26 తేదీల్లో కుమారదేవం, 28న మద్దూరులంక, 29న ధర్మవరం, నవంబరు 4,5 తేదీల్లో ఐ.పంగిడి, 6,7 తేదీల్లో దేచర్ల, 11,12 తేదీల్లో వేములూరు, 13,14 తేదీల్లో వాడపల్లి, 15,16 తేదీల్లో మద్దూరులో గ్రామసభలు నిర్వహించనున్నట్టు తహశీల్దార్ చెప్పారు. మండలంలోని రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తాడిపర్రులో ఉద్రిక్తత

- సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహం ముసుగు తొలగింపు
- రెండు సామాజిక వర్గాల మధ్య వివాదం
- శాంతింపజేసిన అధికారులు



పాపన్న విగ్రహం వద్ద కూర్చున్న మహిళలు

నిడదవోలు (ఉండ్రాజవరం), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహం ముసుగు తొలగింపుతో రెండు సామాజిక వర్గాల మధ్య గురువారం ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తాడిపర్రులో సుమారు రెండేళ్ల క్రితం గౌడ సామాజిక వర్గీయులు గ్రామంలోని అజ్జరం రోడ్డులో సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అప్పుడు ఈ విగ్రహం ఏర్పాటును కాపు సామాజిక వర్గం వ్యతిరేకించ డంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. అప్పటి నుంచి గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉంది. ఈ నేపథ్యంలో విజయదశమి ఉత్సవాల ముగింపు సందర్భంగా గ్రామంలో అమ్మవారి ఊరేగింపులో చెలరేగిన ఘర్షణలో కోపోద్రిక్తులైన గౌడ వర్గానికి చెందిన మహిళలు బుధ వారం పాపన్న గౌడ్ విగ్రహానికి ఉన్న ముసుగును తొలగించినట్టు సమాచారం. అర్ధరాత్రి జరిగిన ఈ సంఘ టనతో అధికారులు అప్రమ త్తమై 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడడంతో గ్రామంలో పీస్ కమిటీని ఏర్పాటు చేశారు. విగ్రహం వద్ద పెట్రోలు సీసాలు చేతపట్టి మహిళలు చేస్తున్న నిరసనను ఆర్డీవో రాణి సుస్మిత శాంతింపజేశారు. ఇరు వర్గాలతో దఫదఫాలుగా చర్చలు జరిపారు. 144 సెక్షన్ అమలులో ఉండగా విగ్రహం ముసుగును తొలగించడం నేరమని చెప్పారు. సుదీర్ఘ మంతనాల అనంతరం పాపన్నగౌడ్ విగ్రహం చుట్టూ గుడ్డను కట్టి సమస్యను పరిష్కరించారు. సుమారు 18 నెలలుగా ఈ వివాదం కొనసాగుతోంది. ఎట్టకేలకు గురువారం రాత్రికి సమస్యను అధికార్లు ఒక కొలిక్కి తీసుకువచ్చారు. ఎంపీడీవో వివివి రామారావు, ఎస్ఐ జి.శ్రీనివాసరావు వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.



తాడిపర్రులో ఇరువర్గాలను శాంతింపజేస్తున్న అధికారులు

చాగల్లులో భారీ అన్నసమారాధన

చాగల్లు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక శివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మందిరం వద్ద శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేటి నుంచి గ్రామసభలు

గోపాలపురం, అక్టోబరు 17: మండలంలోని రీసర్వే జరిగిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు తహశీల్దార్ అజయ్‌బాబు తెలిపారు. 18వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు దొండపూడి, సాగిపాడు, జగన్నాథపురం, గంగవరం, కొవ్వూరుపాడు, కరిచర్లగూడెం, వాదాలకుంట, వెంకటాయపాలెం, చెరుకుమిల్లి గ్రామాల్లో ఈ సభలు నిర్వహిస్తామన్నారు. రీసర్వేలో ఉత్పన్నమైన భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు ఈ సభలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మెట్ట రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే మద్దిపాటి



డ్రిప్ ఇరిగేషన్ పరికరాల వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గోపాలపురం, అక్టోబరు 17: ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో బోర్లపై ఆధారపడి సాగు చేసే రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రావు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 5లారీల బిందుసేద్య పరికరాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో మోడుబారిన భూములను సాగులోకి తెచ్చేందుకు ఎన్టీఆర్ రూ.500కే హార్స్ పవర్ విద్యుత్ సౌకర్యం కల్పించారన్నారు. ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతాంగానికి 90శాతం రాయితీతో బిందు సేద్య పరికరాలను అందిస్తున్నట్టు చెప్పారు. ఈ విధానంతో రైతుకు సమయం, సాగునీరు ఆదా అవుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో సాగుకు అవసరమైన యంత్ర పరికరాలను అందించకపోగా, పండించిన పంటలను దోపిడీ చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజులకే రాయితీపై యంత్ర పరికరాలు అందించిందన్నారు. రెండు, మూడు దశల్లో రాయితీలో భాగంగా ప్రతీ రైతుకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తామని ఎమ్మెల్యే మద్దిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రొంగలి సత్యనారాయణ, జ్యేష్ట శ్రీధర్, కొర్లపాటి రాము, కాకర్ల జగదీష్, కూనపం ప్రసాద్‌బాబు, బిక్కవోలు నాగేశ్వరరావు, కాశీంసాహేబ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో తూర్పు డీపీవో మృతి

- గ్యాస్ నొప్పి అనుకుని ప్రభుత్వ ఆసుపత్రికి
- తెల్లవారుజామున ప్రైవేటు హాస్పిటల్‌కు
- ఉదయం 6 గంటలకు మృతి



డీపీవో మృతిపై సంతాపం తెలుపుతున్న కలెక్టర్, జేసీ తదితరులు



శ్రీనివాసరావు(ఫైల్)

రాజమహేంద్రవరం రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ అధికారి బి.శ్రీనివాసరావు(58) గురువారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో గ్యాస్ నొప్పిగా ఉందని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు.ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో డెల్టా ఆసుపత్రికి తరలించారు. ఒక స్టంట్ పూడుకుపోవడంతో ఉదయం 6 గంటలకు మృతిచెందినట్టు ఆసుపత్రి యాజమాన్యం కుటుంబీకులకు చెప్పారు. దీంతో కుటుంబీకులు ఆసుపత్రి యాజమాన్యంతో కాసేపు వాగ్వాదానికి దిగారు. మరో రెండు స్టంట్‌లు ఉండడంతో ఒకటి పూడుకుపోయిన వైద్యం అందిస్తే బతికేవారని బోరుమన్నారు. వైద్య సక్రమంగా అందకపోవడంతోనే మృతిచెందిన ఆరోపించారు. గతంలో రెండు సార్లు గుండెపోటు వచ్చింది. మూడు స్టంట్‌లు పడ్డాయి. విశాఖపట్నంలో సమగ్ర శిక్ష అడిషనల్ కోఆర్డినేటర్‌గా పని చేస్తూ ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లాకు వచ్చారు. సెప్టెంబరు 30వ తేదీన జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆగస్టు నెలలో ఒక కుమార్తెకు రాజమహేంద్రవరం రూరల్ ఎంపీడీవో శ్రీనివాస్ కుమారుడికి ఇచ్చి వివాహం జరిపించారు. ఈ నేపథ్యంలో ఆయన జిల్లాకు డీపీవోగా వచ్చినట్టు సమాచారం. ఆయన ఇద్దరు కుమార్తెలు డెంటిస్ట్‌లుగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన రాజమహేంద్రవరం హౌసింగ్‌బోర్డు కాలనీలో నివాసం ఉంటున్నారు. గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పలు శాఖల్లో విధులు నిర్వహించారు.డీపీవో భౌతికకాయాన్ని వైజాగ్‌కు తరలించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

డీపీవో మృతి బాధాకరం : కలెక్టర్

జిల్లా పంచాయతీ అధికారి మృతి ఎంతో బాధాకరమని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. డెల్టా ఆసుపత్రికి కలెక్టర్ వెళ్లి శ్రీనివాసరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపారు. నిబద్ధత కలిగిన అధికారిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి పనులు చేపట్టేందుకు ఎపుడూ ముందుండేవారన్నారు. జేసీ చిన్న రాముడు, డీఆర్వో జి.నరసింహులు,ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్, డీసీవో శ్రీరాములు, సీపీవో అప్పలకొండ, పలువురు జిల్లా అధికారులు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.